94931 70689 www.rajadhanivartalu.com rajadhanivartalu rajadhaniv RNI No. APTEL 2015/ 66622 స్థాపితం : 2015 Postal Regd No: GTR/84/2016-18

**ముస్లిం సోదరులకు విజ్ఞప్తి**
వక్ఫ్ ఆస్తులు రక్షించుకుందాం.
వక్ఫ్ ఆస్తులపై మీ వద్ద ఉన్న
సమాచారాన్ని మాతో షేర్ చేయండి
హుస్సేన్ ఖాన్, అమరావతి
76809 94755
wakfsoldiers@gmail.com

# రాజధాని వార్తలు

Voice of Voiceless




అమరావతి సంపుటి : 3 సంచిక 17, పేజీలు 4 రూ. 2/- ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు వార పత్రిక జనవరి సోమవారం 15- ఆదివారం 21, 2018

సంపాదకీయం

# భారతీయ న్యాయవ్యవస్థ భోగిమంటల్లో



• న్యాయదేవత వస్త్రాభరణమా • న్యాయదేవతకే శీలపరీక్షా • భగ్గుమన్న న్యాయవ్యవస్థ • ప్రపంచ దేశాలు భారత్‌పై దృష్టి

ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం అనే ఘనకీర్తి ఒక్కసారి ఢిల్లీ పురవీధులో భారతీయ న్యాయవ్యవస్థ మోకరిల్లిందా అన్నట్లుగా... అత్యోన్నత న్యాయస్థాన న్యాయమూర్తులు జాస్తి చలమేశ్వర్, కురియన్ జోసెఫ్, రంజన్ గోగొయ్, యం.బి లోకూర్ భారతీయ న్యాయవ్యవస్థపై ఎదురుదాడి.

పై నలుగురు నాయ్యమూర్తులు ప్రజాస్వామ్యమే కోరవ వేయవేయభడిందని వ్యాఖ్యనించారు. ఈ వ్యాఖ్య భారతీయులేకాక ప్రపంచ దేశాలు కుడా దిగ్ర్భాంతి వ్యక్తం చేశాయి.

ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థపై ఆదేశపు అత్యోన్నత న్యాయమూర్తులే ప్రజాస్వామ్యం ఖూనీ అయిందని వక్కాణించటంతో ప్రజాస్వామ్య లౌకిక వాదులు ఒక్కసారి ఉలిక్కిపడ్డారు. ప్రధాన న్యాయమూర్తే అ ప్రజాస్వామికానికి పునాది వేశారు అని చెప్పటం గమనార్హం. అహో న్యాయ దేవత సిగ్గుతో తన కళ్లగంతలుతానే తీసుకునే పరిస్థితి కల్పించారా! వ్యవస్థ వివస్త్రకానున్నదా, ప్రక్షాళన కానున్నదా అనేది ఒక బిలియన్ డాలర్ల ప్రశ్న. జస్టిస్ చలమేశ్వర్ నివాస బంగ్లాలో ఈ తంతుజరిగిందంటే అయనే ప్రధాన సూత్రధారి అని తేట తెల్లమవుతుంది. ప్రధాన న్యాయమూర్తిపై అస్త్ర సంధానం జస్టిస్ చలమేశ్వర్ చేస్తున్నది విధితమే.

కొంతకాలంగా జస్టిస్ చలమేశ్వర్ ప్రధాన న్యాయమూర్తులతో విభేధిస్తున్న వార్తలు వింటూనే ఉన్నాం. ప్రస్తుత న్యాయమూర్తుల కొల్లీజియం విధానం వల్ల రెండు సార్లు తనకన్నా జూనియర్‌లైన జస్టిస్ టి.ఎస్ ఠాకూర్, జస్టిస్ కెహెర్‌లు ప్రధానమూర్తులయ్యారు. ఆ అంశం జస్టిస్ చలమేశ్వర్‌కి మింగుడు పడకపోవటం అందరికీ తెలిసిన విషయమే. జస్టిస్ టి.ఎస్ ఠాకూర్. జస్టిస్ కెహెర్‌ల సమయంలో కోల్లిజీయం సమావేశానికి వెళ్లకుండా ఉండడం తెలిసిన విషయమే. కాని ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి దీపక్ మిశ్రా హయంలో ఈ మధ్యకాలంలో కోల్లిజీయం మీటింగ్‌లకు వెళుతు

> *ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం అనే ఘనకీర్తి ఒక్కసారి ఢిల్లీ పురవీధులో భారతీయ న్యాయవ్యవస్థ మోకరిల్లిందా అన్నట్లుగా... అత్యోన్నత న్యాయస్థాన న్యాయమూర్తులు జాస్తి చలమేశ్వర్, కురియన్ జోసెఫ్, రంజన్ గోగొయ్,యం.బి లోకూర్ లు భారతీయ న్యాయవ్యవస్థపై ఎదురుదాడి*

> కొల్లిజియం వ్యవస్థ వల్ల రెండుసార్లు సుప్రింకోర్టు ప్రధాన న్యాయమూర్తి పదవికి అవకాశం పోగోట్టుకున్న జస్టిస్ జాస్తి చలమేశ్వర్. మాజీ ప్రధాన న్యాయమూర్తులు టి.ఎస్ ఠాకూర్, కెహర్‌ల కన్నా చలమేశ్వర్ సీనియర్

న్నట్లు వార్తలు వచ్చాయి.

గత రెండు నెలల క్రితమే ప్రధాన న్యాయమూర్తికి ఆయన తీసుకునే విధి, నిర్వహణ అంశాలపై పెక్కు అవకతవకలు జరుగుతున్నాయి అనే అంశం మీడియాలో చెప్పటం ఆ ఉత్తరాన్ని బహిర్గతం చేయటం జరిగింది. కాని మీడియాకిచ్చిన ఉత్తరంలో కనీసం తారీఖుగాని ఆ ఉత్తరాన్ని సంతకం చేసిన సంతకాలు గాని లేకపోవడంతో అనేక అపోహలకు ఈ చర్య దారితీస్తుంది.

మీడియా ప్రెస్‌మీట్ అవగానే కమ్యూనిస్ట్ పార్టీ రాజ్యసభ మెంబర్ డి. రాజా చలమేశ్వర్‌ను కలీశారు.అది మీడియాలో గుప్పుఅనటం ఆదేమిటంటే రాజా స్పందించి " నాకు జస్టిస్ చలమేశ్వర్‌తో భహుకాల పరిచయం ఉన్నట్టుగా చెప్పడం ఆదికూడా తను రాజ్యసభ సభ్యుడిగా ఈ విషయంపై తెలుసుకోని దానిపై ఒక న్యాయమూర్తితో చర్చించటం తన బాధ్యత అన్ని చెప్పటం కోసమెరుపు." న్యాయమూర్తులు ఎంత తెలిసినా వారైనా, వారు తీసుకునే నిర్ణయాలు, వారు చేసే పనులపై ప్రధాన మంత్రి , రాష్ట్రపతి అయినా వారికి సలహాలు ఇవ్వరాదు. కేవలం ఒక పార్లమెంట్ మెంబరు జస్టిస్ చలమేశ్వర్‌తో సంప్రదింపులు చేయడం తన బాధ్యత అనటం విడ్డూరంగా ఉంది. ఇది న్యాయకోవిధులు జీర్ణించుకోలేని అంశం.

న్యాయమూర్తులకు ఒక లిఖిత ప్రవర్తనా నియమావళి ఉంది. న్యాయమూర్తులు బయట వ్యక్తులచే ప్రభావితం కారాదు. అలాగే ప్రభావితం అయినట్లు ప్రజాదృష్టికి రారాదు. న్యాయవ్యవస్థను పరిరక్షించే న్యాయమూర్తులే ఎవరు పిలిచినా విందులకు వెళ్లడం అతి హేయమైంది.

ఆంధ్రప్రదేశ్ ఇటువంటి వ్యవహారాలకు పునాధి వేసినట్లు ఆధారాలు ఉన్నాయి. ఆ వివరాల్లోకి వెళితే...

న్యాయమూర్తులు గౌరవనీయులు గౌరవించబడవలసిన వారు. వారికి క్రమశిక్షణ ఉంటుంది. ఒకసారి క్రమశిక్షణను ఉల్లంఘించినట్లయితే న్యాయమూర్తులకు సౌభ్రాత్రం ఉన్నప్పటికీ అభిశంసనకు గురి కావచ్చు. ఆంధ్రప్రదేశ్ పభుత్వం ఇస్తున్న ప్రత్యేక ఆతిధ్యంతో న్యాయమూర్తుల సౌభ్రాత్రానికి ఉన్నటువంటి క్రమశిక్షణ ఉల్లంఘన జరుగుతుందని చెప్పవచ్చు. ప్రభుత్వాన్ని మూడు వ్యవస్థలు నడుపుతాయి. ఒకటి శాసనం (శాసనసభకు, కౌన్సిల్‌కు, పార్లమెంటుకు ఎన్నికైన చట్ట సభ్యులు), రెండు ఎగ్జిక్యూటివ్ (కార్యనిర్వాహకులు ప్రధానమంత్రి, వివిధశాఖల మంత్రులు, అధికారులు, ముఖ్యమంత్రులు, రాష్ట్రమంత్రులు), మూడోది న్యాయవ్యవస్థ. న్యాయవ్యవస్థ ఎంత పటిష్టమైందంటే ప్రధానమంత్రిని (లేటు ఇందిరాగాంధీ) కొంతమంది ముఖ్యమంత్రులను (లల్లు ప్రసాద్ యాదవ్, జయలలతిత తదితరులు) సైతం జైల్లో పెట్టించింది.

ప్రజాస్వామ్యంలో న్యాయవ్యవస్థ రాజ్యాంగాన్ని పరిరక్షస్తూ ప్రజలకు జవాబుదారి తనంగా ఉంటుంది. న్యాయవ్యవస్థ స్వయం ప్రతిపత్తి, జవాబుదారీతనం రెండు ఒకదానికొకటి అనుసంధానమైనవి. ఒకసారి గౌరవ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎస్ హెచ్.కపాడియామాట్లాడుతూ సాధారణంగా న్యాయమూర్తులు నైతిక విలువల గురించి చర్చించేటప్పుడు రాజకీయా నాయకులనుపై , యువకులపై, విద్యార్థులపై మాట్లాడతారు. కాని ఒక న్యాయమూర్తి కూడా నైతిక విలువలు పాటించడం, రాజ్యాంగ బద్ధంగా నైతిక విలువలను కాపాడటం అత్యంత అవసరమాన్నారు.

**ప్రముఖ వార్తాపత్రికల్లో ప్రచురించిన అంశం**

2016 మహా శివరాత్రి సందర్భంగా సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి, ఇతర న్యాయమూర్తులు ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలో విందులో పాల్గొన్నారు. ఇక్కడ

> **మాజీ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తియైన కె.జి బాలకృష్ణన్ 2007లో హైదరాబాద్ హైకోర్టు సెమీనార్‌లో పాల్గొని చేసిన సంచలన వ్యాఖ్య "హైకోర్టు న్యాయ మూర్తుల పదవికి కమ్మ, రెడ్లు తప్ప వేరే కులస్తులు ఎవరూ దొరకలేదా"**

విషయమేయంటే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వివిధ కేసుల్లో (దాదాపు 17.లెక్కకు మించిన ఆదాయం మొదలైనవి) నిందితుడిగా ఉన్నారు. ఈ కేసులున్నప్పుడు న్యాయమూర్తులు ముఖ్యమంత్రి ఆతిథ్యం ఎలా స్వీకరిస్తారు. ఎవరైనా కోర్టు కేసులో ఉన్నప్పుడు వారి ఆహ్వానం మేరకు ఏ న్యాయమూరైనా హాజరైతే న్యాయవ్యవస్థకున్న తేజస్సును తగ్గించిన ట్లువుతుంది. ప్రజలలు న్యాయవ్యవస్థపై విశ్వాసం కోల్పోవచ్చు కూడా.

**తరచూ సామాజిక ఫంక్షన్లలో న్యాయమూర్తులు పాల్గొనటం మానేయాలి**

తరచుగా సామాజిక ఫంక్షన్‌లలో పాల్గొన్నట్లైతే న్యాయమూర్తులు కొంత మంది వ్యక్తులతోనో, వారిభావాలతోనో ఏకీభవిస్తున్నట్లుంటుంది. వ్యాజ్యం వేసిన వాళ్లు తమకు న్యాయజరగదని అనుకునే అవకాశం ఉండవచ్చు. కాబట్టి న్యాయమూర్తులు తరచూ ఫంక్షన్లకు హాజరుకారాదు. నిజంగా కేవలం కొన్ని ఫంక్షన్లకు మాత్రమే వెళ్తే బావుంటుంది. అమెరికా, యు.కె లలో న్యాయమూర్తులు సామాజిక ఫంక్షన్‌లకు హాజరుకారు. ఒకవేళ ఫంక్షన్లకు వెళ్లేటట్లైయితే ఆఫంక్షన్‌కు ఎవరెవరికి ఆహ్వానాలు పంపారో ముందుగానే తెలుసుకుంటారు.

రామ్‌ప్రతాప్ శర్మ, దయానంద్ వ్యాజ్యంలో భారత అత్యున్నత న్యాయస్థానం ఒక ప్రకటన జారీ చేసింది. దాని ప్రకారం ఒక న్యాయమూర్తికి ప్రైవేటు వ్యక్తులుగాని, వ్యాపార సంస్థలుగాని, రాజకీయ పార్టీలు గాని, క్లబ్‌లుగాని ఇచ్చే ఆహ్వానాలను తిరస్కరించాలి. ప్రపంచ ప్రఖ్యాత నగరం కట్టబోతున్నామని అందులో న్యాయ నగరం ఉండబోతుందని, న్యాయమూర్తులను అమరావతికి తీసుకువెళ్లడం అత్యంత బాధాకరం. అమరావతి నిర్మాణంపై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌లో కేసు విచారణ జరగుతున్న తరుణంలో కొందరు న్యాయమూర్తులు చంద్రబాబును ప్రశంసించడం అత్యంత అభ్యంతరకరమైన విషయం.

సాధ్యమైనంత వరకు న్యాయమూర్తులు ప్రచార మాధ్యమాలకు అందుబాటులో ఉండకూడదు. ఒక కేసు గురించిగాని, రాబోయే కేసు గురించి గాని న్యాయమూర్తి మీడియా ముందు మాట్లాడకూడదు. ఒకవేళ మాట్లాడినట్లైతే ఆ కేసుపై ముందస్తు ప్రభావం చూపినట్లవుతుంది. న్యాయ వ్యవస్థ యొక్క తటస్థవైఖరి కోల్పోయినట్లే. లార్ట్ విడ్జరి చీఫ్ జస్టిస్ ఇంగ్లాడ్ (1971-1980) ప్రకారం అత్యుత్తమ న్యాయమూర్తి ఎవరెంటే 'ఎవరైతే మీడియా కంటికి పడరో వారే అత్యుత్తమ న్యాయమూర్తులు'. ఇంగ్లాండ్‌లో న్యాయమూర్తుల పిల్లలు న్యాయవాది వృత్తిలో ఉన్నట్లయితే వారు న్యాయమూర్తులుండే అధికారిక నివాసంలో ఉండకూడదు.

సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరూ జవాబుదారీతనంగా ఉన్నప్పుడు న్యాయమూర్తులు కూడా జవాబుదారీతనంగా ఎందుకు ఉండకూడదని ప్రసిద్ధ న్యాయ నిపుణులైన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి యస్. వెంకటరామయ్య, మాజీ సుప్రీంకోర్టు న్యాయమూర్తి డి.ఎ దేశాయ్, మాజీ సుప్రీంకోర్టు న్యాయమూర్తి చెన్నప్ప రెడ్డి ఒక సందర్భంలో తెలిపారు. మాజీ సుప్రీకోర్టు ప్రధాన న్యాయమూర్తి వర్మ కూడా పై విధంగా స్పందిచారు. అభివృద్ధి చెందిన ప్రజాస్వామ్య దేశాలు తమ న్యాయవ్యవస్థ జవాబుదారీతనం విధివిధానాలు రూపొందించుకున్నాయని, మనదేశానికి కూడా న్యాయవ్యవస్థ జవాబుదారీతనానికి హామీ ఇచ్చేటట్లు జాతీయ న్యాయ కమీషన్ ఏర్పాటు చేయాలని జస్టిస్ వర్మ ప్రతిపాధించారు. తద్వారా సామాన్య ప్రజల సమస్యలను పరిష్కరించవచ్చు. ప్రజలలో న్యాయవ్యవస్థ జవాబుదారీతనం ప్రజల విస్వాసాన్ని చోకూరటంతో పాటు న్యాయవ్యవస్థ న్యాయతను పెంచుతుందనటంలో సందేహంలేదు.

> **2జీ స్కాం తీర్పు ఒక మానవ తప్పిదమేకాక దేశ ఆర్థిక వ్యవస్థను ఆధోపాతాళానికి నెట్టిన వైనం "ఓపికతో 7 సంవత్సరాలు సాక్ష్యాలకోసం నిస్సహాయంగా వేచి చూశాను. కాని నాముందుకు ఎవరూ రాలేదు..." జస్టిస్ ఓ.పి. సాయిని . అనే వ్యాఖ్యతో దేశ ఆర్థిక వ్యవస్థను ఆదో పాతాళానికి తొక్కివేత**

2007లో ఉమ్మడి తెలుగు రాష్ట్రంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ హైకోర్టు సింపోజియంకు విచ్చేసిన మాజీ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి కె.జి.బాలకృష్ణన్ ఉపన్యసిస్తూ చేసిన వ్యాఖ్యలు అత్యంత ముఖ్యమైనవి. "హైకోర్టు న్యాయమూర్తుల పదవికి కమ్మ, రెడ్లు తప్ప వేరే కులస్తులు ఎవరూ దోరకలేదా"

లెజిస్లేచర్ (శాసనం), ఎగ్జిగ్యూటివ్ (కార్యనిర్వహణ), జ్యూడిషియరీ (న్యాయవ్యవస్థ) మూల స్థంభాలయితే తరువాత ప్రచారమాధ్యమం ఫోర్త్ ఎస్టేట్‌గా పేరొందింది. పై మూడు పరిపాలన విభాగాలపై వాచ్‌డాగ్‌గా, వారధిగా ప్రచారమాధ్యమం ఉండాలి. ఎంతో అభ్యుదయ భావాలతో ఫోర్త్ ఎస్టేట్ అయిన మీడియాలో ప్రవేశించిన నేను రాజధాని వార్తలు ఎడిటర్‌గా ఎంతో మనోవేధన చెంది రాస్తున్న సంపాదకీయం ఇది. శ్రోతలు ఈ సంపాదకీయంపై అభిప్రాయాలను తెలియజేయవలసిందిగా కోరుచున్నాను.



మీ
భవదీయుడు

(హుస్సేన్ ఖాన్)
ఎడిటర్
రాజధాని వార్తలు
94406 62699
Rajadhanivarthalu@gmail.com

# నోటుకు కటకట




• పనిచేయని 70 శాతం ఏటీఎంలు
• పండగ ఖర్చుల కోసం నానా అగచాట్లు

**రాజధాని ప్రతినిధి, అమరావతి :** రాష్ట్రంలో నోటు కష్టాలు మళ్లీ మొదలయ్యాయి. తెలుగువారి పెద్ద పండగ సంక్రాంతి ఖర్చులకు బ్యాంకులకు వెళ్లినవారికి నోక్యాష్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. నగదు కొరత వల్ల వివిధ బ్యాంకుల ఏటీఎంలు పనిచేయని పరిస్థితి. పెద్దనోట్ల రద్దు తర్వాత ఎదురైన పరిస్థితులే మరోసారి పునరావృతం కావడంతో ప్రజలు పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. పండగకు కొత్తబట్టలు, పిండివంటలు, నూతన వస్తువులను సమకూర్చుకోవడం వంటి అవసరాలు తీరాలంటే డబ్బులే ముఖ్యం కావడంతో ఏం చేయాలో తెలియక సందిగ్ధంలో కొట్టుమిట్టాడుతున్నారు. రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) నుంచి రాష్ట్రానికి మూడు నెలలుగా నగదు రాకపోవడం కొరతకు ప్రధాన కారణంగా తెలుస్తోంది. ముఖ్యంగా ఆర్బీఐ రూ.2వేల నోట్ల ముద్రణను పరిమితం ఈపరిస్థితి తలెత్తిందని వివిధ బ్యాంకులకు చెందిన అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం రూ.500లు, రూ,200, రూ.100లు, అంతకంటే తక్కువ డినామినేషన్ కలిగిన నోట్లు మాత్రమే బ్యాంకుల్లో చెలామణి అవుతున్నాయన్నారు. ఫైనాన్షియల్ రిజల్యూషన్ డిపాజిట్ ఇన్సూరెన్స్ (ఎఫ్ఆర్‌డీఐ) బిల్లును కేంద్రం తీసుకొస్తే బ్యాంకుల్లో వివిధ రూపాల్లో దాచుకున్న డబ్బుకు భద్రత లేకుండా పోతుందనే భయంతో చాలా మంది డిపాజిట్లు చేయకపోవడం మరోక కారణంగా తెలుస్తోంది. నెల రోజులుగా అనేక మంది ఫిక్సిడ్ డిపాజిట్లను ఉపసంహరించుకోండంతో అనేక బ్యాంకుల్లో నగదు నిల్వలు గణనీయంగా పడిపోయినట్లు బ్యాంకు ఉద్యోగ సంఘాల నేతలు స్పష్టం చేస్తున్నారు. దేశవ్యాప్తంగా రూ.25వేల కోట్ల డిపాజిట్లను బ్యాంకులపై ఒత్తిడి తీసుకొచ్చి డిపాజిట్‌దారులు వెనక్కు తీసుకున్నట్లు చెబుతున్నారు. కరెన్సీ నోట్లకు మరోసారి కటకటలు రావడంతో బ్యాంకులు పరిమితులను విధిస్తున్నాయని ఖాతాదారులు వాపోతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 9వేలకు పైగా ఏటీఎంలుంటే వాటిలో 30 శాతం

- మిగతా 2 లో

# పండగ బాదుడు..!

బెంబేలెత్తుతున్న ప్రయాణీకులు




**రాజధాని ప్రతినిధి-అమరావతి :** ప్రైవేటు సంస్థల ఆగడాలను కట్టించాల్సిన ప్రభుత్వమే దోపిడీకి పాల్పడటం ప్రజలను కలచి వేస్తోంది. సంక్రాంతి పండగ ప్రయాణీకుల రద్దీకి అనుగుణంగా ప్రత్యేకంగా రైళ్ల, బస్సులను ఏర్పాటు చేసి

- మిగతా 2 లో



# నష్టాల బాటలో విశాఖ ఉక్కు

- సొంత గనులు లేమితోనే ఈ దుస్థితి
- గనుల కేటాయింపు తమ పరిధిలో లేదన్న కేంద్రం



**విశాఖపట్నం :** విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు కష్టకాలం వచ్చింది. పెట్టుబడులు ఉపసంహరణ, గనుల కేటాయింపులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అలసత్వం కొత్త తిప్పలు తెచ్చిపెడెతెన్నాయి. పరిశ్రమను నష్టాలబాట పట్టించి ప్రవేటు పరం చేస్తారనే విమర్శలకు ఈ పరిణామలు బలం చేకూర్చుతున్నాయి. విశాఖ ఉక్కులో 10 శాతం వాటా విక్రయించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. పబ్లిక్ ఇష్యూ ద్వారా 10 శాతం వాటా విక్రయించనున్నట్లు కేంద్ర ఉక్కుశాఖ సహాయమంత్రి విష్ణుదేవ్‌సాయి ఇటీవల పార్లమెంట్ వేదికగా వెల్లడించారు. నవరత్న పరిశ్రమగా ప్రసిద్ధి చెందిన విశాఖ ఉక్కు కర్మాగారంలో పెట్టుబడుల ఉపసంహారణకు కారణాలను ఆయన వివరించారు. ఈ ప్రతి పాదనను ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ 2012 లోనే సూత్రప్రాయంగా ఆమోదించినట్లు తెలిపారు. ప్రభుత్వానికున్నా ఉక్కు ఉత్పాదన, విక్రయాల్లో క్షీణత, దేశీయ, అంతర్జాతీయ బొగ్గ ధర పెరగడం, అంతర్జాతీయ ఉక్కు పరిశ్రమల్లో ఏర్పడిన మాంద్యంతో దేశంలోనూ స్టీల్ అమ్మకాలు పడిపోయాయన్న అభిప్రాయం వ్యక్తం చేశారు. గనుల కేటాయించకపోవడంతో ఉక్క పరిశ్రమ నష్టాలబాట పడుతుందన్న విషయాన్ని ఆయన వెల్లడించలేదు. ఉక్కు పరిశ్రమలపై రాష్ట్ర ప్రభుత్వాలే నిర్ణయం తీసుకోవాల్సి ఉందని మంత్రి స్పష్టం చేశారు. అయితే కేంద్ర ప్రభుత్వం ఇటీవల గనుల కేటాయింపును రాష్ట్ర పరిధిలోకి తీసుకువచ్చింది. మొదటి నుంచి కేంద్ర ప్రభుత్వమే గనులు కేటాయిస్తూ వచ్చింది. ముడి ఖనిజం వ్యయం పెరగడంతో విశాఖ ఉక్కు నష్టాలబాట పడుతుందన్న విషయం బహిరంగ రహస్యం సొంత గనులు లేకపోవడంతో ఉక్కు పరిశ్రమకు ముడి ఖనిజం దర భారంగా మారింది. దీనివల్లే విశాఖ స్టీల్ ప్లాంట్‌కు కష్టాలు మొదలయ్యాయి. ప్లాంట్ ప్రారంభంలో కేంద్ర ప్రభుత్వం ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బైలదిల్లా గనుల్లో ఓ బ్లాకును కేటాయించింది. ఎన్‌ఎండీసీ ద్వారా ఇనుప ఖనిజం అందించేది. 2010 వరకూ ఇది కొనసాగింది. ఎన్‌ఎండీసీ సరఫరా చేసిన ఇనుప ఖనిజం కూడా పూర్తి స్థాయిలో స్టీల్‌ప్లాంట్‌కు సరిపోయేదికాదు. ప్లాంట్ విస్తరణ మొదలుపెట్టాక కష్టాలు మరింత ఎక్కువయ్యాయి. ఉత్పాదకత పెరిగినప్పటికీ లాభాలు తగ్గడం ప్రారంభమయ్యాయి. గత రెండేళ్లలో ఉత్పాదక వ్యయం కంటే తక్కువకు విక్రయించాల్సివచ్చింది. అంతర్జాతీయ స్థాయి మార్కెట్ ధరలతో పోటీపడలేక విశాఖ స్టీల్‌ప్లాంట్ చతికిలపడింది. 2015-16లో రూ 1,421 కోట్లు, 2016-17లో రూ. 1,231 కోట్ల నిరక నష్టం మూటకట్టుకుంది. కేంద్ర గనుల చట్టంలో సవరణలతో గనుల కేటాయింపు రాష్ట్ర ప్రభుత్వానికే అప్పగించింది. రాష్ట్రంలో గనులు ఉన్నప్పటికీ ప్రైవేటు స్టీల్‌ప్లాంట్‌కు కేటాయిస్తున్నారే తప్పా విశాఖ ఉక్కు పరిశ్రమకు చేరడం లేదు. ఒడిశా, జార్ఖండ్, తెలంగాణ రాష్ట్రాల్లో గనులు ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం చొరవ చూపకపోవడం అనేక అనుమానాలకు దారితీస్తోంది. ప్రైవేటుపరం చేసేందుకే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర పన్నుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. సొంత గనులు కేటాయిస్తే విశాఖ స్టీల్ లాభాలు గడిస్తుందని,అలా కాకుండా నష్టాల పాలు చేస్తే ప్రవైటు సంస్థలకు కట్టబెట్టవచ్చని రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు పన్నాగం పన్నుతున్నారని. విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే స్టీల్‌ప్లాంట్ నుంచి 10 శాతం వాటాను పెట్టుబడుల ఉపసంహరణలో వదులుకునేందుకు సిద్ధమవుతున్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు వేల ఎకరాల విలువైన భూములు ఉండడంతో పాలక పెద్దలు కన్ను వాటిపై పడిందని వాదనలు వినిపిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వంతో రాష్ట్ర ప్రభుత్వం చర్చించి రాష్ట్రంలోని గనులు కేటాయింపునకు సహకరించమని కోరవచ్చు. జార్ఖండ్‌లోని గువాలో ఉన్న ఖనిజ నిక్షేపాల్లో కొన్ని బ్లాకులను స్టీల్‌ప్లాంట్‌కు తీసుకువచ్చేలా ఒత్తిడి తీసుకురావాలని నిపుణులు, కార్మిక సంఘాలు కోరుతున్నాయి. ఒడిశా ప్రభుత్వంతో చర్చించి బర్డ్ గ్రూప్‌తో స్టీల్‌ప్లాంట్ భాగస్వామ్యం చేసి ఖనిజంటుందని నిపుణలు సలహా ఇస్తున్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమ పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు కార్మిక సంఘాలు సమాయత్తమవుతున్నాయి.

## 20 ప్రాజెక్టులకు రూ.100 కోట్ల నాబార్డ్ రుణం

**రాజధాని ప్రతినిధి, అమరావతి :** రాష్ట్రంలోని 9 జిల్లాల్లోని 20 పాజెక్టుల నిర్మాణానికి ప్రభుత్వానికి 100.84 కోట్ల రుణాన్ని నాబార్డ్ మంజూరు చేసింది. అనంతపురం, గుంటూరు, కడప, కర్నూలు, కృష్ణ, శ్రీకాకుళం, విశాఖపట్నం, ప్రకాశం, పశ్చిమగోదావరి జిల్లాలలోని 20 ప్రాజెక్టులకు ఈ నిధులు మంజూరయ్యాయి. గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి నిధి క్రింద రుణాన్ని నాబార్డ్ మంజూరు చేసింది. ఈ రుణం ద్వారా నిర్మించే ప్రాజెక్టులు పూర్తయితే 9965.56 హెక్టార్లకు సాగునీరు అందుతుంది. 2017-18 క్రింద రాష్ట్రానికి ఇప్పటివరకు 720 కోట్లు రుణ సహాయం అందించినట్లు ఆర్ఐడీఎఫ్ ప్రారంభించినప్పటి నుండి ఏపీకి 13,634.33 కోట్లు రుణ సహాయం మంజూరు చేశామని, ప్రధానంగా నీటి పారుదల, విద్య, గ్రామీణ అనుసంధానం కార్యక్రమాల కోసం ఈ నిధులు కేటాయించినట్లు నాబార్డ్ ఏపీ సీజీఎం కె. సురేష్‌కుమార్ తెలిపారు.





## రాయపూడిలో ఘనంగా గ్యార్మీ వేడుకాలు

**రాజధాని ప్రతినిధి, రాయపూడి:** రాయపూడి గ్రామంలో మహబూబ్ సుభానీ గ్యార్మీ వేడుకలను (జెండాల పండుగ) అల్లాభక్షు సోదరులు సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. జెండాలను అందంగా అలకరించి గ్రామోత్సవాన్ని జరిపారు. రాయపూడిలోని ముస్లిం సోదరులు ఆనందోత్సాహాలతో అన్నసంతర్పణ జరిపారు. ఈ కార్యక్రమంలో హేనీ క్రిస్టీనా, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కేంద్రీయ విద్యాలయాల్లో హిందూ ప్రార్థనలా..

### కేంద్రానికి సుప్రీం నోటీసు

**న్యూఢిల్లీ :** కేంద్రీయ విద్యాలయాల్లో విద్యార్థులు తమ మతవిశ్వాసాలతో సంబంధం లేకుండా అసెంబ్లీలో హిందువుల ప్రార్థనను తప్పనిసరిగా ఆచరించాలన్న నిబంధనను తప్పుబడుతూ దాఖలైన ఫిర్యాదును సుప్రీంకోర్టు పరిశీలించింది. దీనిపై కేంద్ర ప్రభుత్వ సమాధానాన్ని కోరుతూ నోటీసు జారీచేసింది. స్కూళ్లల్లో ప్రార్థనలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం వల్ల పిల్లల్లో శాస్త్రీయ విజ్ఞానాభివృద్ధికి అడ్డంకిగా మారింది. దీంతో పిల్లల ఆలోచనశైలి మారిపోతోంది. వారు తమ సమస్యలను ప్రత్యక్షంగా ఎదుర్కొనే దృక్పథాన్ని విడనాడి దేవుడిపై విశ్వాసం చూపుతూ పరమాత్మ సహాయాన్ని కోరడం వైపు మొగ్గ చూపుతున్నారు. దీంతో వీరిలో ఏదైన విషయాన్ని తెలుసుకోవాలన్న ఉత్సాహం, ఆసక్తి సన్నగిల్లుతోంది. అని మధ్యప్రదేశ్‌కు చెందిన వినాయక్‌షా ఫిర్యాదులో పేర్కొన్నారు. ఓ మతానికి సంబంధించిన ప్రార్థనను తప్పనిసరి చేయడంతో మైనారిటీలు, నాస్తికులైన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని, ఇది రాజ్యాంగవిరుద్ధమని, అప్రజాస్వామ్య మని అంటున్నారని వివరించారు. దేశవ్యాప్తంగా విద్యాలయాల్లోని విద్యార్థులు, టీచర్లకు ఒకటే ప్రార్థనను ప్రభుత్వం అమలు చేస్తుందా అన్నది ప్రధాన ప్రశ్నగా షా పేర్కొన్నారు. ప్రార్థనలను మానుకొని సాంకేతిక, శాస్త్రీయ విజ్ఞానాన్ని పిల్లల్లో పెంపొందించడంపై విద్యాలయాలు దృష్టిపెట్టాలని సూచించారు. హెచ్ఆర్‌డీ శాఖ ఆధ్వర్యంలో నడిచే కేంద్రియా విద్యాలయాలు దేశవ్యాప్తంగా ఒకటే సిలబస్‌ను, కరికులంను అమలు చేస్తాయి. దాదాపు 1,125 స్కూళ్లకు వ్యాపించి వున్న ఈ నెట్‌వర్క్ అతిపెద్దది కావడంతో వరల్డ్స్ లార్జెస్ట్ చెయిన్ ఆఫ్ స్కూల్స్'గా ప్రఖ్యాతిగాంచింది. ఈ స్కూళ్లు 50 ఏళ్లకుపైగా నడుస్తున్నాయి.

## ఏపీకి కొత్త గవర్నర్‌ను నియమించాలి

### విష్ణుకుమార్ డిమాండు

**రాజధాని ప్రతినిధి, అమరావతి :** అసెంబ్లీ ఆమోదించిన నాలా బిల్లుపై రచ్చ జరుగుతోంది. ఈ బిల్లు ఆమోదించే విషయంపై గవర్నర్ ఈఎస్ఎల్. నరసింహన్, ప్రభుత్వం మధ్య లేఖల వివాదం కొనసాగుతుండగా, బీజేపీ ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు అడుగు ముందుకేసి ఏపీకి కొత్త గవర్నర్‌ను నియమించాలంటూ గళం విప్పారు. నాలా బిల్లు వ్యవహారం మూడు నెలల క్రితం ప్రారంభమైంది. రాష్ట్రంలో వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములుగా మార్చేందుకు ప్రస్తుతం 9 శాతం ప్రభుత్వ రుసుంగా వసూలు చేస్తున్నారు. అయితే పలువురు వ్యాపారుస్తులు పారిశ్రామికవేత్తలు 9 శాతం చెల్లింపు భారంగా ఉందని చెప్పటంతో బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు మరికొందరు ప్రజా ప్రతినిధులు నాలా ట్యాక్స్‌ను తగ్గించాలని కోరారు. అందుకు ప్రభుత్వం సంబంధించి ట్యాక్స్‌ను తగ్గించేందుకు నిర్ణయించి ఆర్డినెన్స్ తెచ్చింది. ఆ తర్వాత అసెంబ్లీలో నాలా బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింపచేసింది. డిసెంబర్ 2న అసెంబ్లీ సమావేశాలు ముగిసిన వెంటనే ఆ బిల్లు ఆమోదానికి ప్రభుత్వం గవర్నర్‌కు పంపింది. అయితే గవర్నర్ ఆమోదించలేదు. ఈ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు లేఖ వ్రాసినా గవర్నర్ తాను చేసిన సూచనలను పరిగణనలోకి తీసుకోలేదంటూ మరోసారి బిల్లును వెనక్కు పంపుతూ నాలా బిల్లుకు సంబంధించి సీఎంకు గవర్నర్ రెండు రోజుల క్రితం లేఖ రాశారు. దీంతో గవర్నర్ లేఖను సీఎం చంద్రబాబు రెవెన్యూశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ మన్మోహన్‌సింగ్‌కు పంపించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అయితే తెలంగాణలో నాలా బిల్లు ను గవర్నర్ గతేడాదే ఆమోదించారు. ఏపీ బిల్లు విషయంలో ఎందుకు అభ్యంతరాలు తెలిపేది ఎవరికీ అర్థం కావటం లేదు. ఈ బిల్లు ఆమోదం విషయంలో గవర్నర్ వ్యవహారశైలిని విష్ణుకుమార్ రాజు కొద్దిరోజుల నుంచి తప్పుపడుతూ వస్తున్నారు. ఏపీ పట్ల గవర్నర్ వివక్ష చూపుతున్నారన్నారు. ఈ విషయంలో గవర్నర్ ఆమోదం తెలపకపోతే తాను రాష్ట్రపతి, ప్రధాన మంత్రిలను కలిసి గవర్నర్‌పై ఫిర్యాదు చేస్తానన్నారు.

## హజ్ కోటా 5 వేలు పెంపు

### ముక్తార్ అబ్బాస్‌నక్వీ

**న్యూఢిల్లీ :** భారతీయులకు ఇచ్చే హజ్‌కోటాను సౌదీ అరేబియా పెంచింది. భారతీయుల హజ్ కోటాను 5 వేలు పెంచింది. గడిచిన రెండేళ్లలో హజ్ కోటాను పెంచడం ఇది రెండోసారి. భారత్ నుంచి 1,75,025 మంది హజ్ యాత్ర చేయడంతో ఈ సంఖ్యను పెంచాలని సౌదీ అరేబియా నిరణయించిందని కేంద్ర మంత్రి ముక్తార్ అబ్బాస్ నక్వీ తెలిపారు. గడిచిన రెండు సంవత్సరాలలో హజ్ యాత్రీకుల సంఖ్యను దాదాపు 40,000 పెంచిందని, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఇదే రికార్డు సంఖ్యని చెప్పారు. సౌదీ అరేబియా గత ఏడాది భారత్ కోటాను 35,000 పెంచింది. 2017లో హజ్ కోటా 1,70,025 ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రతిష్ఠ పెరుగుతోందని, సౌదీ అరేబియా, ఇతర అరబ్ దేశాలతో మోడీ నాయకత్వంలో భారత్ సంబంధాలు మెరుగుపడ్డాయని నక్వీ చెప్పారు. "స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఇది రికార్డు పెంపుదల. సామాజిక-ఆర్థిక, మతపరమైన అవసరాలను మోడీ ప్రభుత్వం రాజకీ యాలతో నిమిత్తం లేకుండా నిజాయితీతో పరిపూర్తి చేస్తోంది" అని పీటీఐతో మాట్లాడుతూ నక్వీ తెలిపారు.

## జూన్ 28నుంచి అమర్‌నాథ్ యాత్ర

**జమ్ము :** ప్రఖ్యాత అమర్‌నాథ్ యాత్ర ఈ ఏడాది 60 రోజులపాటు కొనసాగనుంది. జ్యేష్ఠ పూర్ణిమనాడు (జూన్ 28న) దీన్ని ప్రారంభించనున్నట్లు దేవస్థానం బోర్డు అధికార ప్రతినిధి తెలిపారు. బోర్డు సభ్యులతో సమావేశమైన అనంతరం బోర్డు ఛైర్మన్, రాష్ట్ర గవర్నర్ ఎన్ఎన్ వోరా తేదీలను ఖరారు చేసినట్లు పేర్కొన్నారు. మరోవైపు దక్షిణ కశ్మీర్ హిమాలయాల్లోని ఈ దేవాలయ పరిసరాల్లో అనుసరించాల్సిన విధివిధాలపై ఇటీవల జాతీయ హరిత ట్రైబ్యునల్ (ఎన్‌జీటీ) ఇచ్చిన ఆదేశాలపైనా చర్చించామని, వీటిపై సమిక్షా పిటిషన్ దాఖలు చేస్తామని వివరించారు. దేవాలయ పరిసరాల్లో అందరూ నిశ్శబ్దం పాటించాలని ట్రైబ్యునల్ ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ విషయంపై నిరసనలు వ్యక్తం కావడంతో.. గుహలో మంత్ర ఉచ్చారణలు, భజనలపై తాము ఎలాంటి నిబంధనలూ విధించడంలేదని ఎన్‌జీటీ స్పష్టతనిచ్చింది. మంచు లింగం ముందుకు వెళ్లినప్పుడు మాత్రం అందరూ నిశ్శబ్దంగానే ఉండాలని స్పష్టీకరించింది.

## నష్టపరిహారం కోసం ధర్నా

**రాజధాని ప్రతినిధి,రాయపూడి :** లారీ డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా తన ఆటో నుజ్జునుజ్జు అయిందని, తనకు నష్టపరిహారం అందజేయాలని రాయపూడి గ్రామానికి చెందిన సరిగల చరణ్‌బాబు పోలీసులను కోరాడు. వివరాల్లోకి వెళితే ఆగిఉన్న గడ్డి లారీని, గ్రావెల్ లారీని, గ్రావెల్ లారీ ఢీకొట్టడంతో లారీ పక్కనే ఉన్న ఆటోపై పడింది. ఈ ఘటనలో ఆటో పూర్తిగా ధ్వంసమైంది. వెంటనే స్పందించిన తుళ్ళూరు సీఐ సుధాకర రావు ప్రమాద స్థలాన్ని పరిశీలించి వాహనాలను వేరువేరు ప్రదేశాలలో నిలిపి ప్రమాదానికి కారణమైన వారిపై కేసులు నమోదు చేశారు. ఆటో యజమాని చరణ్ కు లారీల యజమానులు నష్ట పరిహారం చెల్లించేందుకు ఒప్పందం కుదుర్చుకుని, ఎలాంటి పరిహారాన్ని అందించకుండా లారీలను తీసుకు వెళ్లే ప్రయత్నం చేయడంతో బాధిత చరుణ్ కుటుంబం రాయపూడి ప్రధాన రహదారిపై ధర్నాకు దిగారు. విషయం తెలుసుకున్న స్థానికులు చరణ్ కుటుంబానికి మద్దతుగా రోడ్డు పై బైఠాయించడంతో రోడ్డుకు ఇరువైపులా ట్రాఫిక్ నిలిచిపోయింది. తుళ్ళూరు ఏఎస్ఐ రఘుపతి, కానిస్టేబుల్స్ తోట ఏడు కొండలు, పి. శివయ్య లు నిరసన స్థలానికి వచ్చి చరణ్ కుటుండ సభ్యులతో చర్చించారు. నష్ట పరిహారం చెల్లించే వరకు లారీలు తీసుకు వెళ్లనీయమని ఏఎస్ఐ రఘుపతి హామీ ఇవ్వడంతో నిరసనను విరమించారు.

## అమృత విశ్వవిద్యా పీఠంకు ఫిబ్రవరిలో శంకుస్థాపన

**రాజధాని పనులపై సిఎం సమీక్ష**

**రాజధాని ప్రతినిధి - అమరావతి :** రాజధాని అమరావతిలో అమృత విశ్వవిద్యాపీఠం నిర్మాణ పనులకు ఫిబ్రవరి మొదటి వారంలో శంకుస్థాపన చేయాలని నిర్ణయించారు. ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు రాజధాని పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అమృత యూనివర్శిటీ ఆకృతులు, మాస్టర్‌ప్లాన్‌ను సిఎం పరిశీలించారు. సుమారు 200 ఎకరాల్లో నిర్మించే ఆయూనివర్శిటీలో స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్, స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ విభాగాలుంటాయి.ఆగస్టు నుంచి తరగతులు మొదలు కానున్నట్టు సిఆర్‌డిఏ అధికారులు సీఎంకు వివరించారు. ఈ సందర్భంగా అమృత విశ్వవిద్యా పీఠం ప్రతినిధులు శంకుస్థాపన కార్యక్రమానికి సీఎంను ఆహ్వానించారు. ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి,బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి, ఇండో యూకే ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్, బ్రహ్మకుమారీ విశ్వశాంతి కేంద్రం ప్రతినిధులు సిఎంను కలిసి అమరావతిలో నిర్మించే భవనాల ఆకృతులను, పనుల వివరాలను వివరించారు. అందరికీ క్యాంపస్‌లు, భవనాలు ఐకానిక్‌గా ఉండాలని, షెడ్యూల్ ప్రకారం పనులు పూర్తి చేయాలని సీఎం వారికి స్పష్టం చేశారు. అమరావతిలో నిర్మించే కళాగ్రామానికి సంబంధించిన ప్రజంటేషన్‌ను కూడా సిఎం పరిశీలించారు. ఎన్టీఆర్ కళావేదిక అమ్యూజ్‌మెంట్ పార్క్, ప్రదర్శన కేంద్రం, నదీ తీర అభివృద్ధిని చేపట్టనున్నారు. ఏప్రిల్ రెండో వారంలో నిర్వహించే అర్బన్ ఇన్నోవేషన్ సమ్మిట్ గురించి అధికారులు సిఎంకు వివరించారు. పట్టణ ప్రణాళిక, సాంకేతికతకు సంబంధించిన ఆలోచనలను అధికారులు వివరించారు.

# నోటుకు కటకట

(మొదటిపేజీ తరువాయి)

మాత్రమే పనిచేస్తున్నాయని, మిగిలిన 70 శాతం ఏటీఎం సెంటర్లు మూతపడ్డాయి. అత్యవసరమై రూ.50వేలను విత్‌డ్రా చేసేందుకు బ్యాంకుకు వెళితే రూ.10వేలు మాత్రమే ఇచ్చారని విజయవాడకు చెందిన ప్రైవేటు ఉద్యోగి ఆందోళన వ్యక్తం చేశారు. పండుగ సందర్భంగా కుటుంబ సభ్యులకు కొత్త బట్టలు కొందామని డబ్బులు డ్రా చేసేందుకు ఏటీఎంకు వెళితే రూ.3వేలు మాత్రమే వచ్చాయని మరో ఉద్యోగి వాపోయారు. తాను పండించిన పంటను విక్రయించిన ఓ రైతు సదరు చెక్కును బ్యాంకుకు తీసుకెళితే... నిర్దేశించిన మొత్తంలో మూడో వంతు మాత్రమే ఇస్తామని, మిగిలిన మొత్తం తర్వాత చెల్లిస్తామని బ్యాంకు అధికారులు చెప్పడంతో అవాక్కయ్యాడు. ఈ విధంగా రాష్ట్రంలోని నగరాలు, పట్టణాలు, గ్రామాల్లో ఎక్కడా డబ్బులు లేక పంగ ఎలా చేస్కోవాలి? అని ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. చేసేదిలేక చాలా మంది బ్యాంకు కార్డులను ఉపయోగించి తమకు అవసరమైన వస్తువులను కొనుగోలు చేస్తున్నారు. కాగా వ్యవసాయ రంగంలో వివిధ పంటలు చేతికొచ్చినందున వ్యాపారులు కొనుగోళ్ల కోసం, కోడిపందాల కోసం కూడా పెద్దమొత్తాల్లో నగదును విత్‌డ్రా చేయడం వల్ల ఒక్కసారిగా బ్యాంకుల్లో డబ్బుల్లేకుండా పోయినట్లు సమాచారం. అదీకాక కోట్లాది రూపాయలను టర్నోవర్ జరిపే అనేక కంపెనీలు, సంస్థలు, వ్యక్తులకు ఆయా బ్యాంకుల అధికారులు భవిష్యత్తులో ఏర్పడే నగదు కొరత విషయాన్ని ముందుగానే లీక్ చేయడమే కాకుండా, ఆయా మొత్తాలను విత్‌డ్రా చేసుకునేందుకు అవకాశం కల్పించారనే ప్రచారం కూడా జోరుగా సాగుతోంది.

**ఆన్‌లైన్లకోసమే ఈ తతంగం ?**

కొన్నాళ్లుగా మందగించిన ఆన్‌లైన్ లావాదేవీలను తిరిగి ప్రోత్సహించడం కోసంమే కరెన్సీకి తాత్కాలికంగా కొరతను సృష్టించి ఉండవచ్చన్న అభిప్రాయాలను చాలా మంది వ్యక్తం చేస్తున్నారు. పెద్ద నోట్ల రద్దు తర్వాత క్రెడిట్, డెబిట్, రూపే కార్డుల ద్వారా లావాదేవీలు జరపాలని కోరుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పోస్ మిషన్లను కుప్పతెప్పలుగా అందుబాటులోకి తీసుకొచ్చాయి. కొన్ని నెలలపాటు వీటి వినియోగం బాగానే ఉన్నప్పటికీ నగదు ఆయా బ్యాంకుల్లో సమృద్ధిగా ఉండడంతో మళ్లీ చాలా మంది నగదు లావాదేవీలవైపే ఆసక్తి చూపుతున్నారు. కార్డుల ద్వారా లావాదేవీలను నిర్వహించే విషయమై విద్యావంతులకు సైతం సరైన అవగాహన లేని పరిస్థితి. ఆర్థిక విధానాల్లో భాగంగా ఆర్బీఐ రూ.2వేల నోట్ల ముద్రణపై పరిమితులను విధించడం, మూడు నెలలుగా నగదును బ్యాంకులకు పంపకపోవడానికి కారణం ఆన్‌లైన్ లావాదేవీలవైపు మళ్లించేందుకేనని ఆర్థిక రంగానికి చెందిన నిపుణులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సాధారణంగా ప్రతి బ్యాంకుకు రోజుకు రూ.50 నుంచి 60 లక్షల వరకూ వివిధ రకాల లావాదేవీలపై నగదు చేరుతుందని తెలుస్తోంది. ఇందులో రూ.30 లక్షల ఖాతాదారులకు అందచేసి, మరో రూ.20 లక్షలను చెస్ట్‌కు పంపించి మిగిలిన రూ.10 లక్షలనుపెట్‌క్యాష్ రూపంలో ఉంచుకోవడం పరిపాటి. అయితే ప్రస్తుతం ఆస్థాయిలో లావాదేవీలు జరగడంలేదని బ్యాంకు అధికారులే అంగీకరిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం జోక్యం చేసుకొని ఆర్బీఐ నుంచి రావలసిన మొత్తాన్ని రప్పించి, నగదు కొరత నివారణకు చర్యలు చేపట్టాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# పండగ బాదుడు..!

(మొదటిపేజీ తరువాయి)



అదనపు చార్జీలను పిండుతున్నాయి. తామేమీ తక్కువ కాదని ప్రైవేటు ట్రావెల్స్ సంస్థలు ఇష్టానుసారంగా టికెట్ ధరలను పెంచి పండగకు సొంత ఊళ్లకు వెళ్లే వారి జేబులను ఖాళీ చేస్తున్నాయి. రద్దీని ఆసరాగా చేసుకొని ఆయా దూరాలు, సర్వీసులను బట్టి టికెట్ చార్జీలను వసూలు చేస్తున్నారు. ప్రధానంగా హైదరాబాద్, విశాఖపట్నం, చైన్నె, బెంగళూరు నగరాలకు అధిక డిమాండు ఉండడంతో మరింత ఎక్కువగా దండుకుంటున్నారు. విధిలేని పరిస్థితుల్లో ఎంత్తెనా సరే చెల్లించి గమ్యానికి చేరుకుంటున్నారు. ఇదే సమయంలో ఆన్‌లైన్ మోసాలు కూడా చోటు చేసుక్టుఉన్నాయని ప్రయాణీకులు ఆరోపిస్తున్నారు. తాము కంప్యూటర్లు, మొబైల్ ఫోన్లలో తాత్కాల్ టికెట్ల కోసం ఎంత ప్రయత్నించినా దొరకడంలేదని, అదే ట్రావెల్ ఏజెన్సీలకు ఏవిధంగా లభిస్తున్నాయో అర్థం కావడంలేదని తలలు పట్టుకుంటున్నారు. తత్కాల్ టికెట్లు ఆయా రైళ్లు బయలుదేరడానికి ఒక రోజు ముందు ఉదయం 10 గంటలకు ఆన్‌లైన్‌లో ఉంచుతారు. అయితే తత్కాల్ టికెట్లతోపాటు ప్రత్యేక రైళ్లలో ఆన్‌లైన్‌లో టికెట్లు లభించడం గగనమై పోతోందని పలువురు చెబుతున్నారు. ఇటీవల కాలంలోనే రకరకాల సాఫ్ట్‌వేరు సాయంతో ట్రివెల్ ఏజెన్సీల టికెట్లను క్షణాల్లో పొందుతున్న విషయాన్ని గుర్తించిన రైల్వేశాఖ అక్రమాలను నివారించడంలో విఫలం కావడం వల్లే ఈ పరిస్థితులు తలెత్తుతున్నాయని నెటిజన్లు విమర్శలు గుప్పిస్తున్నారు. తాము సొంతగా ఆన్‌లైన్‌లో టికెట్లను బుక్ చేసుకోవడం కుదరకపోవడంతో ట్రావెల్ ఏజెన్సీలను ఆశ్రయించాల్సి వస్తోందని ప్రయాణీకులు పేర్కొంటున్నారు. దీంతో తమపై అదనపు భారం పడుతోందని వాపోతున్నారు. ఓ యువతి బెంగళూరు నుంచి విజయవాడకు తత్కాల్ టికెట్‌ను ట్రావెల్ ఏజెన్సీ ద్వారా బుక్ చేయించుకుంటే అసలు ధర రూ. 520లకు గాను రూ. 850లు చెల్లించుకుంది. ఈ విధంగా అదనంగా రూ. 330లు నష్టపోయింది. అదేవిధంగా అభి బస్, రెడ్‌బస్... వంటి యాప్‌ల ద్వారా రిజర్వేషన్ చేయించుకుంటే ఒక్కో టికెట్‌పై రూ. 200 చొప్పున రాయితీ ఇస్తున్నామని చెబుతూనే భారీగా వసూలు చేస్తున్నారు. విజయవాడకు చెందిన ఇద్దరు యువకులు హైదరాబాద్ నుంచి విజయవాడకు ప్రైవేటు ఏసీ బస్సుకు రిజర్వేషన్ చేయించుకుంటే ఒక్కొక్కరికి రూ. 945లు చొప్పు ఎచిద్దరికీ రూ. 1890లు వసూలు చేసినట్లు తెలిసింది. ఈ విధంగా సాధారణ చార్జీలతో భారీగా భారం మోపుతున్నారని చెబుతున్నారు.

**కొనసాగుతున్న రద్దీ**

విద్యార్థులకు సంక్రాంతి సెలవలు వచ్చినప్పటి నుంచి రైళ్ల, బస్సులు కిటకిటలాడుతున్నాయి. అదనపు రద్దీని క్రమబద్ధీకరించేందుకు ఇటు తెలుగు రాష్ట్రాల రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలు 5 వేలకుపైగా ప్రత్యేక బస్సులను నడుపుతుండగా, రైల్వేశాఖ కూడా పలు మార్గాల్లో ప్రత్యేక రైళ్లను నిర్వహిస్తోంది. అయిప్పటికీ పండగ సమీపిస్తుండడంతో రద్దీ అనూహ్యంగా పెరిగిపోయింది. కొన్ని రోజులుగా దాదాపు అన్ని రైళ్లు ఇసుకేస్తే రాలనంత రద్దీగా నడుస్తున్నాయి. రెండు తెలుగు రాష్ట్రాల్లోని సికింద్రాబాద్, హైదరాబాద్, కరీంనగర్.నిజామాబాద్, వరంగల్ విజయవాడ, విశాఖపట్నం తిరుపతి, రాజమహేంద్రవరం, నెల్లూరు, కడప, కర్నూలు, అనంతపురంతోపాటు పొరుగునున్న బెంగళూరు, చైన్నై.. ఇలా ప్రదాన నగరాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు తమ స్వస్థలాలకు పయ పయనమయ్యారు. దీంతో రైల్వేస్టేషన్లు, బస్టేషన్లు ప్రయాణీకులతో నిండిపోయాయి. రైల్వేశాఖ పలు రైళ్లకు ప్రత్యేకం పేరుతో అదనపు చార్జీలు వసూలు చేయడమే కాకుండా ప్రధాన రైల్వేస్టేషన్లలో ప్లాట్‌ఫారం టికెట్ ధరలను రెట్టింపు చేసింది. జనవరి నెల మొత్తం వివిధ మార్గాల్లో ఏసీతోపాటు పలు ప్రత్యేక రైళ్లను దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. ఇదిలా ఉండగా విమాన సర్వీసులపై కూడా సంక్రాంతి సెలవుల ప్రభావం చూపుతోంది. విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి నుంచి బెంగళూరు, చైన్నై, హైదరాబాద్, ఢిల్లీ తదితర ప్రాంతాల నుంచి రాకపోకలు గణనీయంగా పెరిగినట్లు విమానయాన సంస్థల ప్రతినిధులు చెబుతున్నారు. సాధారణ రోజుల్లో 30 నుంచి 40 శాతం ఖాళీగా నడిచిన సర్వీసులు ప్రస్తుతం వంద శాతం నిండిపోతున్నాయంటున్నారు. విమానాల్లో కూడా వెయిటింగ్ లిస్టు కొనసాగుతున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు.



# మన కోసం

| | | | | |
|---|---|---|---|---|
| | శ్రీ విజయలక్ష్మీ జనరల్ స్టోర్స్ | తుళ్ళూరు | చందోలు సత్యనారాయణ | 9441411432 |
| రెస్టారెంట్స్ | స్వాగత్ మెస్(వెజ్) | మల్కాపురం | చిగురుపాటి | 90329 58580 |
| | ఎస్.ఆర్.కె. గ్రాండ్ | మందడం | శ్రీనివాస్ | 9553023388 |
| | కాకతీయ పుడ్ కోర్ట్ | రాయపూడి | వై. శ్రీనివాస్ | 9848021898 |
| షాప్స్ | రేమాండ్స్‌టైలర్స్ | తుళ్ళూరు | ఎస్.కె. జాని | 9492470426 |
| | వర్షిత ఫోటోస్టాట్ | రాయపూడి | పోతురాజు | 9985853188 |
| | బిస్మిల్లా పెయింటింగ్ వర్క్స్ | రాయపూడి | షేక్. మజీదు | 7095880828 |
| | వైభవ్ డ్రస్సెస్ | తుళ్ళూరు | ఎస్‌వి. పున్నారావు | 9848407935 |
| | చైతన్య గోదావరి బ్యాంకు | రాయపూడి | | 08645244266 |
| | అంజుమన్ టెంట్ హౌస్ | రాయపూడి | పఠాన్ బాషా ఖాన్ | 9502085516 |
| | రాజా గోల్డ్ కవరింగ్ | తుళ్ళూరు | చుండూరు పద్మావతి | 9581500500 |
| | గోపి గోపిక (రెడీమెడ్స్) | రాయపూడి | | 97031 20890 |
| | వేణుగోపాల్(రెడిమేడ్స్) | రాయపూడి | సాగర్ కుమార్ | 98483 83650 |
| | శ్రీసాయి జ్యూయలరీ వర్క్స్ | తుళ్ళూరు | సీతారామయ్య | 9247171083 |
| | ఖాజా ఖాదర్ రైస్ స్టోర్స్ | రాయపూడి | షేక్ జానీ | 9603990791 |
| | శ్రావణి పుట్ రిలీఫ్ | విజయవాడ | ఎస్. రాజు | 9618017689 |
| | శ్రీనివాస్ మెడికల్ ఫ్యాన్సీ స్టోర్స్ | తూళ్ళూరు | జి.విభానుప్రసాద్ | 9849216110 |
| | ఎస్.ఎయ్(స్టైల్ ఫర్ మెన్) | తుళ్ళూరు | ఎస్.ఎయ్. జాని | 9440307123 |
| | శివగంగా వాటర్ | రాయపూడి | ఎ.సాంబశివరావు | 9618965739 |
| | తక్షశీల ఐఎయస్‌అకాడమి | విజయవాడ | | 9030088689 |
| హస్పటల్స్ | ఆంధ్ర హస్పటల్ | విజయవాడ | డా॥శ్రీమన్నారాయణ | 9177219900 |
| | ఇంధిరారావు మెడికేర్ (సెంటర్) | విజయవాడ | డా॥పవన్ కుమార్ | 94404 21580 |
| | న్యూఫేస్ కీనిక్ | విజయవాడ | డా॥మేహబూబ్ | 98491 22788 |
| | అష్రఫ్ మెటర్నిటీ,ఇ,ఎన్‌టి | విజయవాడ | డా॥ఎం.ఎరహమాన్ | 0866-2475087 |
| | శ్రీమానస సైకియాట్రిక్ | విజయవాడ | డా॥ అయోధ్య ఆర్.కె | 0866-2436647 |
| రియల్ ఎస్టేట్ | న్యూ సింగపూర్ రియల్ ఎస్టేట్స్ | రాయపూడి | చక్రవర్తి | 9848442436 |
| | పిఎల్‌సిబి డెవలపర్స్ | అమరావతి | రవి | 9676844442 |
| ట్రేడర్స్ | సాయి గణేష్ | వెలగపూడి | జొన్నలగడ్డ మనోజ్ కుమార్ | 7382371111 |
| | శ్రీ చంద్రిక | రాయపూడి | కోలా శ్రీనివాసరావు | 9908073516 |
| మ్యారేజీ లింగ్స్ | | విజయవాడ | షేక్ జానీ | 9985394613 |

# కష్టాన్ని ఇష్టంగా స్వీకరిస్తే విజయం మీదే...

**ఆ కోర్సు కష్టంగా ఉంటుందంటకదా.. నేను చదవలేనులే.. అన్నాళ్లు చదవాలా వద్దులే.. 16 గంటలు చదవాలా నావల్ల కాదు.. ఇవి తరచుగా వింటుంటాం అయితే కష్టాన్ని ఇష్టంగా మార్చుకొని చదివితే విజయం మీ వెంటే వుంటుంది. ఊహించుకొని భయపడటం కాదు.. వెంటపడి సాధించాలి.. అదే జీవితం ..**

ఆమె

సమయం ఏదైనా, కష్టాలు ఎలాంటివైనా, కృషి, పట్టుదల ఉంటే సాధించలేనిది ఏదీ లేదని నిరూపించారు దివ్యప్రభ. ప్రస్తుతం ఆమె బళ్లారి నగర కార్పొరేషన్ కమిషనర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. 2014లో సివిల్స్‌లో జాతీయ స్థాయిలో 82వ ర్యాంక్ సాధించి ఐఏఎస్ ఎంచుకున్నారు. అప్పటికి ఆమె వయస్సు 22 ఏళ్లు మాత్రమే. ఢిల్లీ, హైదరాబాద్ తదితర మహా నగరాల్లో పెద్ద పెద్ద కోచింగ్ సెంటర్లకు వెళ్లి సివిల్స్‌కు సన్నద్ధమయ్యారంటే పొరపాటే. సొంతంగా నోట్సులు తయారుచేసుకొని చదివానని ఆమే చెబుతుంటారు. చిన్నప్పటి నుంచి ఐఏఎస్ కావాలన్నది లక్ష్యంగా పెట్టుకున్నానని, ఏజీ బీఎస్సీ చదివిన తర్వాత సివిల్స్ పరీక్ష రాసి ఇండియన్ ఫారెస్ట్ సర్వీసుకు ఎంపికై కొన్నాళ్లు పనిచేశానన్నారు. ఆ సమయంలోనే ఐఏఎస్ అధికారి రామ్ ప్రసాద్ మనోహర్‌తో పెళ్లయిందన్నారు. ఆయన ప్రోత్సాహంతోనే గర్భిణిగా ఉండికూడా పట్టుదలతో సివిల్స్ పరీక్షరాసి ప్రిలిమనరీ, మెయిన్స్



రాశానన్నారు. ఇంటర్వ్యూకూడా బాగా చేయడంతో జాతీయస్థాయిలో 82వ ర్యాంకు వచ్చిందని సంతోషంగా చెబుతారు.

డెహ్రాడూన్‌లో ఐఏఎస్ శిక్షణ పూర్తి చేసిన ఆమె కార్వారలో ప్రొబేషన్ పూర్తి చేశారు. అనంతరం రాయచూరు జిల్లా లింగసూగూరులో అసిస్టెంట్ కమిషనర్‌గా పని చేసిన తర్వాత బళ్లారిలో ప్రప్రథమంగా నగర కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టారు. బళ్లారి కలెక్టర్‌గా మనోహర్, నగర కమిషనర్‌గా దివ్యప్రభ ఆ పట్టణాన్ని సర్వోభివృద్ధికి పాటుపడుతున్నారు.

**చెత్త సేకరణకు స్మార్ట్ కార్డ్**

బళ్లారిని స్వచ్ఛ బళ్లారిగా మార్చడానికి నగరంలోని ప్రతి ఇంటికి స్మార్ట్ కార్డు అందజేసి చెత్త సేకరణ చేపట్టేందుకు ప్రయత్నం చేస్తున్నాం. స్మార్ట్ కార్డు వల్ల ప్రతి రోజు వారి వద్ద ఉన్న చెత్త కేజీల రూపంలో లెక్కకట్టి, ఆ బరువును బట్టి నగదు ఇస్తాం. దీనివల్ల ఎక్కడా రోడ్లలో చెత్త వేయకుండా జాగ్రత్తలు పాటిస్తారు. ఈ స్మార్డ్‌కార్డుల విధానాన్ని త్వరలో అమలు జరుపుతున్నామంటున్నారు.

బళ్లారిలో వారం రోజులకొకసారి నీరు సరఫరా చేస్తున్నారు. మూడు రోజులకొకసారి నీరు సరఫరా చేసే విధంగా చర్యలు చేపడుతున్నామని ఆమె చెబుతున్నారు. ఆల్ ది బెస్ట్ దివ్యప్రభ గారు...

క్రీడలు

## రికార్డుల రారాజుకి కర్ర సాయం





**కొలంబో :** జయసూర్య ఇది పేరు కాదు రికార్డుల వెల్లువ. ఓపెనర్‌గా జయసూర్య బ్యాట్ ఎత్తాడంటే ఫోర్లు, సిక్సర్లు వర్షంలా కురుస్తాయి. పిచ్‌లో విద్యుత్‌లా మెరుస్తూ... పరుగులు తీస్తూ శ్రీలంక జట్టు విజయానికి బాటలు వేసి, టీంకు ప్రాణం పోసిన మెగా స్పోర్ట్స్‌మేన్.

వన్డే క్రికెట్ లో అత్యంత వేగంగా సెంచరీ సాధించిన రికార్డు (17 బంతుల్లో),ఒకే వన్డేలో అత్యధిక సిక్సర్లు సాధించిన రికార్డు (11) పాకిస్తాక్ చెందిన అఫ్రిది (11) తో కల్సి సంయుక్తంగా ప్రథమ స్థానంలోవన్డే క్రికెట్ లో అత్యధిక సార్లు 150 పరుగులకు పైగా చేయడం (4 సార్లు),వన్డే క్రికెట్‌లో వరుసగా రెండు సార్లు 150 పరుగులు, వన్డే క్రికెట్ లో అతి వేగంగా 150 పరుగులు చేసిన రికార్డు,వన్డే క్రికెట్ లో అత్యధిక సిక్సర్లు,ఒకే ఓవర్ లో రెండు సార్లు 30 పరుగులు చేసిన రికార్డు,400 వన్డేలు ఆడిన తొలి క్రికెటర్ గా రికార్డులు ఉన్నాయి.

48 ఏళ్ల జయసూర్య 2011తో రిటైర్ అయినా ఆ క్రీడపై ఆసక్తి చంపుకోలేదు. అయితే ఇప్పుడు పరిస్థితి అలా లేదు.. జీవితం ఎవ్వరిని.. ఎప్పడు ఎలా విసిరిగొ డుతుందో ఎవరికీ తెలియదు. జయసూర్యకు అలాగే జరిగింది. గ్రౌండ్‌లో మెరుపు వేగంతో కదిలే అతడి ఉత్సాహం ఒక్కసారి ఆగిపోయింది. పరుగుల తుపాను లాంటి జయసూర్య ఇవాళ కర్ర సాయం లేకపోతే అడుగుతీసి అడుగు వేయలేని పరిస్థితి వచ్చింది. ఏడాదిగా జయసూర్య జీవితం ఇలానే సాగుతోంది. అతడి విధిరాత చూసి క్రికెట్ అభిమానులు కన్నీరుపెడుతున్నారు. ఏడాది క్రితం మోకాలి గాయంతో బాధపడుతున్న జయసూర్య ఆపరేషన్ చేయించుకోగా, అది వికటించింది. ఇది నానాటికీ తీవ్రమవుతుండటంతో ప్రస్తుతం జయసూర్య నడవలేని స్థితికి వచ్చాడు. చివరకు ఆస్ట్రేలియాకు చికిత్స కోసం వెళుతున్నట్లు సమాచారం. జయసూర్య త్వరగా కోలుకోవాలని ఆశిద్దాం..

## స్కీయింగ్‌లో భారత్‌కు పతకం

**న్యూఢిల్లీ :** అంతర్జాతీయ వేదికపై భారత్ మరోసారి సత్తా చాటింది. స్కీయింగ్‌లో భారత్‌కు తొలి పతకాన్ని అందించి చరిత్ర సృష్టించింది హిమాచల్‌ప్రదేశ్‌లోని మనాలికి చెందిన 21 ఏళ్ల ఆంచల్ ఠాకూర్. టర్కీలో ఫెడరేషన్ ఇంటర్నేషనల్ డీ స్కీ (ఎఫ్ఐఎస్) ఆధ్వర్యంలో ఆల్‌పైన్ ఎజ్డర్ 3200 కప్ టోర్కీలో నిర్వహించారు. టోర్కీలో భాగంగా స్లాలోమ్ రేస్ కేటగిరీలో పాల్గొన్న ఆంచల్ కాంస్య పతకం కైవసం చేసుకుంది. స్కీయింగ్‌లో భారత్ పతకం సాధించడం ఇదే తొలిసారి. ఈ సందర్భంగా అంచల్ తన ట్విటర్ ద్వారా పతకం గెలిచిన ఫోటోలను పంచుకుంది. చివరిగా ఊహించనిది జరిగింది. ఇది నా తొలి అంతర్జాతీయ పతకం. టర్కీలో ఎఫ్ఐఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలో మంచి ప్రదర్శన చేశాను' అని పేర్కొన్న అంచల్.... వన్ హిమాచల్, హిమాలయన్ గర్ల్స్ అని హ్యాష్ ట్యాగ్‌లు పెట్టింది.

# యువశక్తి సమాజ ప్రగతికి తోడ్పడాలి

యువతరం తన శక్తియుక్తులను నిరర్థకం చేసుకుంటోంది. తమ ప్రయోజనాలకోసం, సమాజం కోసం వాటిని వినియోగించుకోకుండా అల్పమైన వాటికోసం, అల్పుల కోసం వినియోగిస్తూ, దేశ భవిష్యత్‌పై భయాందోళనలు కలిగేలా చేస్తోంది. ఇలాంటి పరిణామాలు దేశప్రగతికి గొడ్డలిపెట్టు. దేశానికి సంపదైన విద్యార్థులను, యువతను మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్‌కలాం వెన్నుతట్టి ప్రోత్సహించి వారిలో స్ఫూర్తిని కొనసాగిస్తే సమాజంలో పెద్దలుగా చెలామణి అవుతున్న కొందరు మాత్రం వారి తెలివితేటలను పక్కదోవపట్టిస్తూ, వారి స్వప్రయోజన కోసం వాడుకుంటున్నారు. యువతరం జాగరూకతో వ్యవహరించి ఆలోచనా విధానాన్ని మార్చుకొని సమాజానికి ఉపయోగ పడాలని సామాజిక వేత్తలు, పౌరసమాజం కోరుతోంది.

రోజువారి పనులతో అనేక ఒత్తిడిలుతో తల్లడిల్లుతున్న ప్రజలు వినోదం కోసం సినిమాలను చూస్తారు. కథ,కథనం, ఫైట్లు, పాటలు చూసిన ప్రజలు కాసేపు సేదతీరుతారు. కొన్ని సినిమాలు చూసిన తర్వాత ఆయా నటవీరులకు (హీరోలకు) అభిమానులుగా మారుతారు. ఈ విషయంలో ఒక్కొరి తీరు ఒక్కో విధంగా ఉంటుంది. అయితే వారి నటననో, సినిమానో విమర్శిస్తే దాన్ని పాజిటివ్‌గా తీసుకొని వారి సినిమా జీవితాన్ని మరింత మెరుగ్గా తీర్చి దిద్దుకోవాల్సింది పోయి విమర్శకులపై అభిమానులను పురికొల్పడం, బెదిరింపులకు



పాల్పడటం, కుటుంబంలోని ఆడవారిపట్ల అమర్యాదగా, అశ్లీలంగా మాట్లాడటం ఏమాత్రం హర్షణీయం కాదు. హీరో అభిమానుల పేరిట యువతలో అరాచకవాదాన్ని ప్రోత్సహిస్తున్నారు. ఫోన్లలోనూ, వ్యక్తిగతంగానే కూడా కాకుండా టీవీ లైవ్ చర్చల్లోకూడా ఏ మాత్రం సంయమనం లేకుండా ప్రవర్తించడం దారుణం. ఈ ప్రోగ్రాముల ద్వారా ఆయా ఛానల్స్ రేటింగ్ పెంచుకోవా లనుకుంటున్నారేమో గాని ప్రజల విలువైన సమయాన్ని చెత్త చర్చలతో నెట్టుకొస్తున్నారని గుర్తించాలి. ఈ చర్చల్లో ప్రధాన అంశం ఏమంటే సమాజంలో ఉన్నత వర్గానికి చెంది, పలుకుబడి ఉంటే వారి పక్షాన ఆయా ఛానల్స్ పనిచేస్తుంటాయి. ఎదుటివారికి సామాజిక వర్గం బలం, ధన, కండబలం లేకపోతే వారి మాటల్లో ఎంత నిజాయితీ ఉన్నా వారిని దోషులుగా చూపుతుంది. ఆయా ఉన్నత వర్గాల తరపున బరువు బాధ్యతలను ఛానల్స్

సినిమా

యాంకర్లు, చర్చావేదిక నిర్వహించే ప్రియలు తమ భుజ స్కందాలపై వేసుకొని ఎదుటివారిని క్రూరంగా వేధిస్తుంటారు. నిజానిజాలను వెలికి తీసి, ప్రజాస్వామ్యవిలువలను కాపాడాల్సిన ప్రింట్, మరీ ముఖ్యంగా ఎలక్ట్రానిక్ మీడియా ఎంత నిస్సిగ్గుగా ప్రవర్తిస్తుందో దీన్నిబట్టి ప్రజలకు అర్థమవుతోంది. చిత్ర ప్రముఖులు, మీడియా, సమాజంలోని ఆయా వర్గాలు ఒక్కటిగా మారిపోయి బలహీనుల గొంతు నొక్కేయడానికి ఎంత తాపత్రయ పడుతున్నారో యావత్ ప్రపంచం చూస్తోంది.

బాధితులను నిందితులుగా, నిందితులను ఉన్నతులుగా చూపడానికి మీడియా, పలుకుబడి కలిగిన సమాజపెద్దలు ఎంతగాతెగబడుతున్నారో .. మొన్నటికి మొన్న సినిమా హీరోల భార్యలు రోజుకు ఒకరిని మార్చుతారని అధికార పక్షంలోని తీవ్రవ్యాఖ్యలు చేస్తే బయటికి రాని హీరోలు, వారి అభిమాన సంఘాలు ఓ సామాన్యుడిపై మంద బలం, పశుబలం చూపుతున్నారు. ఇలాంటి అసహనవాదులు రాజకీయాల్లో పదవులు పొందితే ఎవరైనా విమర్శిస్తే ఎలాంటి పరిస్థితులు తలెత్తు తాయో ప్రతి ఒక్కరూ ఆలోచించి నిర్ణయం తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైంది.

– బోస్

# ఇలాంటి వారింకెందరో...

### ధనజనయౌవన గర్వం

గాంధీ అహింసా సిద్ధాంతంపై 120భాషల్లో ప్రచారం చేసి లిమ్కా, గిన్నీస్ వరల్డ్ బుక్‌లో నమోదయ్యారు.అనేక జీవితసాఫల్య అవార్డులు సొంతం చేసుకున్నారు. ఇరాన్–ఇరక్‌ల్లో శాంతిపై గజల్స్ పాడారు. సొంతంగా పాటలు రాసుకుని, డప్పుకొట్టుకుంటూ ప్రేక్షకులను ఉర్రూతలూగించి, మహిళల భద్రతపై అనేక పాటలు పాడిన ఆయన ఆలయవాణి ఉద్యోగినిపై లైంగికదాడుల వీడియోలు బయటకు రావడం ప్రజలు ఛీత్కరించుకునేలా చేసింది. ఈ కేసు బయటపడగానే సేవ్ ది టెంపుల్స్ అంబాసిడర్‌గా ఆయన్ను ఆసంస్థ తొలగించింది. స్వచ్ఛాంధ్ర మిషన్ నుంచి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తొలగించింది.

మన సంప్రదాయాలు, సంస్కృతి అంటూ గొప్పలు చెప్పేవారే ఉంటారు గాని పాటించేవారు ఎక్కడా ఉండరు. దేశ గౌరవ,మర్యాదలు గొప్పలు చెప్పుకునే వారిలో ఉండదు. అమలు చేసేవారు, అనుసరించేవారు ఉంటేనే ఉంటుంది. **కొన్నివాస్తవాలు కఠినంగా ఉన్నా ఒప్పుకోవాల్సి ఉందేమిటంటే భారతీయ సమాజంలో ద్వంద్వ ప్రవృత్తి ఉంది.** ముఖ్యంగా సామాజికంగా మర్యాదలు పొందినవారు వాటిని నిలబెట్టుకునేందుకు



ప్రయత్నించకుండా అడ్డదారులు తొక్కడం చాలా వరకు కనిపిస్తుంది. రాజకీయ, ఆర్థిక, సామాజిక, సినీ, సాహిత్య, సంగీతం లాంటి ఏ ప్రముఖ రంగాన్ని చూసినా వీరి విషవలయంలోనే ఉంటుంది. వీరంతా పైకి పెద్దమనుష్యులు.. ప్రజలందరికీ చాలా సూచనలు, సలహాలు ఇస్తుంటారు కాని వారి నిజజీవితంలో మాత్రం ఇవి ఇసుమంతైనా కనిపించవు. ఇప్పటికైతే గజల్ శ్రీనివాస్ ఒక్కరే బయటపడ్డారుకాని సమయం వస్తే ఇంకెంతమంది పడతారో..

రచయిత, రచనలు గొప్పగాఉంటే చాలదు. రచయిత, కూడా గొప్పగా ఉన్నప్పుడు మాత్రమే అతడిది సమగ్ర వ్యక్తిత్వం అవుతుంది. విలువలు లేని వాడు ఎంత గొప్పవాడైతే ఏమిటి ? ఈ కోవలోకే వస్తారు గజల్ శ్రీనివాస్ చాలా మంది అన్నట్లు అతడిపై వ్యూహాత్మక దాడి కావచ్చు. ఎలక్ట్రానిక్ మీడియా విసిరిన వలే కావచ్చు. తల ఎత్తుకోలేని విధంగా వలలో చిక్కుకు పోవడానికి కారణం మాత్రం స్వయంకృతా పరాధం కాదా ? ఆయన రికార్డులన్నీ బురదలో కూరుకుపోయాయి.

**లేటెస్టు గజల్**

చెట్టుకేమో విత్తుకు రుణం ఉన్నది తెలియలేదు
నాకేమో నాన్న విలువ ఎంతన్నది తెలియలేదు..
ఇప్పటికీ తెలియలేదు నాకు...
నాన్న నాకు చొక్కా తొడగడమే తెలిసిందికాని,
కనిపించిన కవచమొకటి కడుతున్నది తెలియలేదు
ముద్దులాడి నన్ను పైకెగరేయడమే తెలుసుకాని,
తనకన్నా ఎత్తున నిలబెడుతున్నదితెలియ లేదు
చేయిపట్టి నాన్న నడిపించుట తెలుసుకాని,
నాయాత్రకు శ్రీకారం చుడుతున్న విషయం తెలియదు..

**గజల్‌కు పేరడీ**

వ్యక్తిగా ఎంతగొప్పగా ఉన్నా సమాజానికి రుణపడ్డానని తెలియలేదు.
నాన్న వయస్సున్న నేను పరాయి కన్నబిడ్డను ఆశించడం తప్పని తెలియలేదు
నాన్న నాకు చొక్కా వేసినప్పుడు జాగ్రత్తగా ఉంచుకోవడం తెలియలేదు..
సమాజం గౌరవించి ముద్దుపెడుతున్నప్పుడు
అణకువగా ఉండాలని తెలియలేదు.
ఎంతో ఇచ్చిన ఈ దేశానికి మరింత
గౌరవమర్యాదలు ఇవ్వాలని తెలియలేదు
చేయిపట్ట నాన్న నడిపిస్తే.. సంఘం నావెంట వచ్చిందని తెలియలేదు.
అన్నీ తెలిసే సరికి బందిఖానాలో పడిపోయానని
ఇప్పుడే తెలిసింది నాకు...
పారే సెలయేర్లన్నీ పశుపక్ష్యాదులు దాహార్తిని తీర్చడానికి పల్లానికి ప్రవహిస్తాయి, పండిన కాయలన్నీ అందుబాటులో ఉండాలని కిందికి ఒంగుతుంది చెట్టు మనిషేమో ప్రకృతిగా విరుద్ధంగా ప్రవర్తించి సాటివారిని పీడిస్తాడు. ఆనక కుమిలి కుమిలి ఏడుస్తాడు..

# రాష్ట్రంలో తాంత్రిక పూజలు



రాష్ట్ర నేతలపై ఎప్పటి నుంచో తాంత్రిక పూజలు చేపడుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. 70 చివరి దశకంలో మాజీ మంత్రి, గవర్నర్ కొణిదెల రోశయ్య ఆంధ్రప్రదేశ్‌లో మంత్రి పదవిని నిర్వహిస్తూ,తెనాలిలో నిర్మించిన సినిమాహాలు ప్రారంభోత్సవానికి 16 ఏళ్ల బాలుడు (నిర్మాణంలో పనిచేసిన)ని బలి ఇచ్చారన్న ఆరోపణలను అప్పటి పత్రికలు బయటపెట్టాయి. ఆపై స్వర్గీయ ఎన్టీరామారావు ముఖ్యమంత్రి పదవిలో ఉండి శవంపై మహిళా రూపంలో కూర్చొని పూజలు చేస్తున్న దృశ్యాన్ని స్వర్గీయ పింగళి దశరథరామ్ పత్రిక ఎన్‌కౌంటర్‌లో ప్రచురించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు పదవీకాలంలోనే ప్రాణగండం ఉందన్న నెపంతో పూజలు జరిపినట్లు ప్రముఖ పత్రికలన్నీ పేర్కొన్నాయి. హైదరాబాద్ శివార్లలోని పురాతన ఆలయంలో కుటుంబ సభ్యులు పూజలు జరిపించగా, అభిషేకం, పూజారుల ఆశీర్వాదం కోసం చివరి రోజు ఆ గుడికి వెళ్లిన ముఖ్యమంత్రిని అనుసరించిన విలేకరులు ఈ విషయాన్ని బయటపెట్టారు. ఆపై రెండుమూడు నెలలకు అలిపిరి సంఘటన జరిగింది. పూజలవల్లే ఆ ప్రమాదంలో కారులో కూర్చున్న మిగతావారికి ఎక్కువ దెబ్బలు తగిలాయని, చంద్రబాబు స్వల్పగాయాలతో బయటపడ్డారని అప్పటి రాజకీయవర్గాల కథనం. ఈ ప్రమాదం నుంచి బయట పడిన తర్వాత చంద్రబాబు సతీసమేతంగా తిరుమల వెంకటేశ్వర స్వామిని దర్శించుకాగా, చంద్రబాబు సతీమణి భువనేశ్వరి ఏడుకొండలవాడి హుండీలో (మంగళసూత్రాలతో సహా) నిలువు దోపిడీ సమర్పించుకున్నారు. దీంతో ప్రధాని పూజారి అప్పటికప్పుడు ఆమెకు చంద్రబాబుతో మళ్లీ సూత్రధారణ జరిపించారు. గతేడాది కోట్లరూపాయలతో ఒక మంత్రి కేతుపూజలు,యజ్ఞాలు,యాగాలు జరిపించారని కూడా ప్రచారం జరిగింది. తమిళనాడులో జయలలిత విపక్షంలో ఉండగా, ఆమె దత్త పుత్రుడు సుధాకరన్ ఆమెను అధికార పీఠం పై నిలిపేందుకు హైదరాబాద్ నెహ్రూ జూలాజికల్ పార్కునుంచి (సాకీ)పులిని అపహరించి, కాళీమాతకు పూజలు చేశాడన్న వార్తలు వచ్చాయి. అయితే తమిళనాడు ప్రతిపక్షం డీఎంకే మాత్రం ఇందుకు భిన్నంగా ఉంటుంది. రాముడు శ్రీలంకలోని రావణ రాజ్యంలో ఉన్న సీతను వెతకడానికి వెళ్లినప్పుడు వానరసేనలు రామసేతును నిర్మించారని బీజేపీ ప్రచారం చేస్తుండగా, నాస్తికుడైన అప్పటి ముఖ్యమంత్రి కరుణానిధి దాన్ని తిప్పికొట్టారు. రాముడేమన్నా ఇంజనీరా అని ఎద్దేవా చేశారు. తర్వాతి ఎన్నికల్లో ఆయన తన పదవికోల్పోయారు. రామసేతును అవమానపరచి హిందువుల మనోభావాలను దెబ్బతీశారని, అందుకే ఇప్పటివరకు అధికారంలోకి రాలేకపోయారని ఆయనను విమర్శించేవారు ఇప్పటికీ ఉన్నారు. ప్రధాని మోడీ ఈ మధ్యకాలంలో విదేశ పర్యటనలు జరిపిన అనంతరం అమెరికాకు చెందిన ఒక రీసెర్చ్ సెంటర్ అది మానవ నిర్మితం కాదన్నారని కూడా పేర్కోవడం కొసమెరుపు. రజో, తమోగుణం కలిగిన అమ్మవారిని తొలగించి, శుద్ధతత్వం, సాత్విక గుణం కలిగిన అమ్మవారిని జగద్గురువు ఆది శంకరాచార్యులు ఇంద్రకీలాద్రిపై ప్రతిష్టించారని విశాఖకు చెందిన శారదాపీఠాధిపతులు పేర్కొంటూ ప్రసిద్ధ హిందూ పుణ్యక్షేత్రమైన దుర్గామల్లీశ్వర ఆలయంలో క్షుద్రపూజలు జరిగాయని ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ఆలయాన్ని శుద్ధి చేసి ప్రజలపై క్షుద్రపూజల ప్రభావం పడకుండా అమ్మవారికి ప్రత్యేకపూజలు, శాంతి హోమాలు జరిపించాలని ఆయన కోరుతున్నారు.

కాలమ్

## మట్టి పాత్రతో ఘుగర్‌కు విరుగుడా?

ఘుగర్ కు దీనికి లింకేమిటి నమ్మలేని నిజమిది! మట్టి పాత్రలో ఎప్పుడో మన అమ్మమ్మలు ఇంకా చెప్పాలంటే వాళ్ల అమ్మలు కాలంలో వంటచేశావారంట అని చెప్పుకోనే రోజులు వచ్చేశాయి.

మట్టి పాత్రలో వండుకోవలసిన కర్మ మాకేమిటి అంటున్నారు. అయితే అదంతా మట్టి పాత్రలు గొప్ప తనం తెలియకే? నాన్‌స్టిక్ స్టైయన్ లెస్ స్టీలు అల్యూమినియం పాత్రలు వాడటం ద్వారా ఆరోగ్య సమస్యలు తప్పవు.. ఇంక కొంతమంది పెద్దలు మట్టి పాత్రలు ద్వారా ఆహారాన్ని తీసుకోవటం ద్వారా ఆరోగ్యంగా ఉంటున్నారని ఆరోగ్య నిపుణులు చెపుతున్నారు! కాబట్టి మనం మట్టి పాత్రలు ద్వారా వంటచేయటం ఎంతో మేలు చేస్తుందని నిపుణులు అంటున్నారు.

నిజానికి మట్టి పాత్రలో వంటచేస్తే చాలా రుచిగా ఉంటుంది. ఎక్కువ కాలం చెడిపోకుండా నిలువ వుంటాయి. కావాలంటే మీ అమ్మమ్మనో నాయనమ్మనో అడగండి. అసలు మట్టి పాత్రలో ఏముందో చూద్దాం మన ఆరోగ్యానికి కావలసి 18 రకాల "మైక్రో న్యూక్లియన్స్"' ఈ మట్టిలో వున్నాయి. మట్టి పాత్రలో ఆహారాన్ని వండటం వలన వచ్చిన రిపోర్టు ఏమిటంటే ఈ పధార్థములో ఒక్క మైక్రో న్యూట్రియన్స్ కూడా తగ్గలేదు. మామూలు పాత్రలో వండిన పదార్థాఁ 7%,13% మాత్రమే మైక్రో న్యూట్రియన్స్ వున్నాయి. మట్టి పాత్రలో మైక్రో న్యూట్రీయన్స్ వున్నాయి. మట్టి పాత్రో మాత్రము 100% మైక్రో న్యూట్రియన్స్ వున్నాయి. ఈ పదార్థాలకి రుచి కూడా అద్భుతంగా వుంటుంది. అలాగే మట్టి పాత్రలను తయారు చేసే బురద మట్టిని సిరామిక్ అంటారు. ఈ సిరామిక్ కు వేడి తగలగానే ఇన్ఫ్రారెడ్ కంటికి కనిపించని కిరణాలు అంటే ఇన్విజబుల్ రేస్ ఉత్పత్తి అవుతాయి. ఈ కిరణాలు వెదజల్లిన ప్రాంతమంతా పూర్తిగా శుద్ధి చేయబడుతుంది.

మీకు గుర్తుండే వుంటుంది. ఎవరైనా పిల్లలు బలహీనంగా తక్కువ బరువుతో పుట్టిన పుట్టుకతోనే పసిరికలు లేక ఏదైనా అనారోగ్యంతో పుడితే ఇంక్యుబేటర్ అనే పరికరంలో కొన్ని గంటలు పాటు వుంచుతారు. ఆ పరికరంలో వుండేలైట్ లైట్ ద్వారా ఇన్ఫారెడ్ కిరణాలు ద్వారా ప్రసరింపచేసి పుట్టిన పిల్లల శరీరాన్ని పూర్తిగా శుద్ధి చేస్తారు. కేవలం కొద్ది గంటల్లో నే పాపకు పూర్తి స్థాయి ఆరోగ్యాన్నిచ్చే శక్తి ఈ కిరణాలకే వుంది.

కాబట్టి మట్టి పాత్రలకి అంతశక్తి టెక్నాలజీ వుందన్నమాట. జీవితాంతం మనకు కావాల్సిన న్యూట్రియన్స్ అందుతుంటే మన పనులు మనమే చేసుకుంటూ ఎవరిమీద ఆధారపడకుండా జీవించగలం. ఇది కూడా మట్టి పాత్రలో వంటచేసి తినడం ద్వారా నే.. చక్కెర వ్యాధి వున్న వారికి ఈ మట్టి పాత్రలు ద్వారా వండిపెడితే కొన్ని నెలలు లోపే డయాబిటీస్ నుండి విముక్తులను చేయండి ఆనందంగా జీవంచనీయండి.....

## సచివాలయంలో సంక్రాంతి ఘుమఘుమలు

**పర్యాటక శాఖ నేతృత్వంలో ప్రత్యేక వంటకాలు**

**రాజధాని ప్రతినిధి, అమరావతి :** ఆంధ్రప్రదేశ్ పర్యాటక, సాంస్కృతిక శాఖ నేతృత్వంలో సంక్రాంతి వేడుకల శుభవేళ సచివాలయ ఉద్యోగుల కోసం ప్రత్యేక తెలుగు వంటకాలను అందిస్తున్నట్లు పర్యాటక సాంస్కృతిక శాఖ కార్యదర్శి ముఖేష్ కుమార్‌మీనా తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సచివాలయ ఉద్యోగుల సహకార సంఘం సహకారంతో నాలుగు రోజుల పాటు సచివాలయ ఫలహారశాలలో ఆహార పండుగ జరుగుతుందన్నారు. ప్రతి రోజు ఒక విశేష వంటకాన్ని పర్యాటక శాఖ తరుపున భోజనంతో పాటు అందిస్తున్నట్టు తెలిపారు. రాగిసంకటి, వేరుశనగ పచ్చడి, దంపుడు బియ్యం పలావ్, కుర్మా మెంతికూర టమాటా అన్నం, కుర్మా, బెల్లం పొంగలి, మసాలా వడ అందిస్తున్నట్టు చెప్పారు. పర్యాటక శాఖ అందించే ఈ వంటకాలకు అదనపు చెల్లింపుల అవసరం లేదని, రాష్ట్ర ఆరోగ్య ఆనంద ఆంధ్రప్రదేశ్ ఉండాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తొలిసారి ఈ తరహా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఉద్యోగులు ఈ సదవకాశాన్ని వినియెగించుకోవాలని ముఖేష్ కుమార్ మీనా వివరించారు.

## జన్మభూమికి విద్యార్థుల తరలింపు సిగ్గుచేటు

**ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు సుబ్బరావు, రంగన్న**

**రాజధాని ప్రతినిధి అమరావతి :** రాష్ట్ర వ్యాప్తంగా జన్మభూమి సభలకు విద్యార్థులను బలవంతంగా తరలించడం సిగ్గుచేటని అఖిలభారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్‌ఎఫ్) రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శి మహంకాళి సుబ్బరావు, జి. రంగన్నలు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ మేరకు రాష్ట్ర ఏఐఎస్‌ఎఫ్ కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజా సమస్యల్ని పరిష్కరించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న జన్మభూమి సభలు పేలవంగా కొనసాగుతున్నాయని ఎద్దేవా చేశారు. పరీక్షల సమయంలో సభలకు విద్యార్థుల్ని బలవంతంగా తరలించడం దారుణమన్నారు. ఇప్పటికే విద్యార్థులకు ఫ్రీ–ఫైనల్ పరీక్షల టైమ్ టేబులు షెడ్యూలును విడుదల చేశారని తెలిపారు. ఎంపీసీ, బైపీసీ విద్యార్థులకు సరిపడా లెక్చరర్లు లేనందున సిలబస్ పూర్తికాలేదని చెప్పారు. టీడీపీ ప్రభుత్వం అవలంభిస్తున్న విద్యా ప్రైవేటీకరణ, దీంతో వారంతా విద్యాకు దూరమవుతున్నారని వివరించారు. ప్రభుత్వం కళాశాలలో భారీగా ఉన్న లెక్చరర్ల పోస్టులను భర్తీచేసి మౌలిక సదుపాయాలను కల్పించాలని, పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, రీయింబర్స్‌మెంటు విడుదల చేయాలని కోరారు. విద్యార్థులకు 75 శాతం హాజరు నిబంధనల్ని నిలుపుదల చేయాలని జన్మభూమి కార్యక్రమాలకు విద్యార్థుల తరలింపు ప్రక్రియను ప్రభుత్వం తక్షణమే నిలుపుదల చేయాలని ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర నేతలు డిమాండ్ చేశారు.

# సంక్రాంతి జాడేది?





**సంక్రాంతి... హరిదాసుల పాటలు వినిపించడంలేదు. గంగిరద్దుల ఆటలు కానరావడంలేదు. గొబ్బెమ్మలు కరువయ్యాయి. ఏ ఇంటిలోను పిండివంటల ఘుమఘుమలు లేవు. వెరసి పల్లెలు పండుగ వాతావరణానికి దూరమయ్యాయి.పెరిగిన నిత్యవసరాల ధరలు, వర్షాభావ పరిస్థితులతో ప్రజలు అల్లాడుతున్నారు.**

- మరుగన పడిపోయిన ప్రాచీన ఆటలు, సంప్రదాయాలు
- పంటలు లేక రైతుల అవస్థలు
- కానరాని పండుగ హడావుడి

సంక్రాంతి ఆంధ్రుల అభిమాన పండుగ. మన రాష్ట్రంలోనే కాక భారతదేశం లోని అన్ని ప్రాంతాల్లో రకరకాలుగా ఈ పండుగను వైభవంగా జరుపుకుంటారు. తమిళనాడులో పొంగల్, ఉత్తర భారత దేశంలో మకర సంక్రాంతి పేర్లతో జరుపుకోవడం ఆనవాయితీ. సంక్రాంతికి దక్షణాయనం వెళ్లి ఉత్తరాయణ పుణ్యకాలం వస్తుంది. దీనిని భోగి, సంక్రాంతి, కనుమ అనుపేర్లతో మూడు రోజులు జరుపు కుంటారు.

**మరుగునపడ్డ సంప్రదాయాలు**

సంక్రాంతి అంటేనే ఇంటి ముందు రంగవల్లులు, గొబ్బెమ్మలు, హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల సన్నాయిలు, అరిసెలకై రోకళ్ళ దంపుళ్ళు నెల రోజుల ముందు నుండే కనిపిస్తుండేవి. కాని నేడు అవి పూర్తిగా కనుమరుగై పోయాయి. పూర్వకాలంలో వ్యవసాయ కూలీలు ఇంటింట తిరిగి గొబ్బెమ్మల పాటలను పాడేవారు. దీనితో పల్లె సంస్కృతి, ఆచార వ్యవహారాలు,భారతీయ సంప్రదాయం కనిపించేది. హరిదాసులు కూడా వీధి వీధులు తిరగడంతో వారి పాటలతో దైవ చింతన, ఆధ్యాతిక చింతన కనిపిస్తుండేది. నెల రోజులు ఈ విధంగా ఇంటింటికి తిరిగి పాడటం వలన వారికి జీవనభృతి కూడా కలిగేది. ఈ విధంగా సంక్రాంతి అనేది ఆయా వృత్తులవారికి ఏదో ఒక రూపాన ఆదాయాన్ని కలిగించేది. స్త్రీలు వేకువ జామున లేచి ఇంటి ముందు పేడతో కళ్ళాపు చల్లి, ముగ్గులు పెట్టి, గొబ్బెమ్మలు ఉంచేవారు. ఇది వైజ్ఞానిక పరంగా చూస్తేగోమయంతో కళ్ళాపు చల్లడం వలన చలికాలంలో చిన్న చిన్న పురుగులు, కీటకాలు నశిస్తాయి. సున్నం, బియ్యపు పిండితో కలిసి రంగు రంగుల ముగ్గులు వేయంతో సూక్ష్మక్రియులు నశిస్తాయి. అందుకే ఈ ముగ్గులు అనేవి గతంలో వేసేవారు. ఆ విధంగా చేయడం వలన మోకాళ్ళ నొప్పులు, నడుం నొప్పులు లేకుండా ఆరోగ్యంగా ఉండేవారు. కాని నేడు ఆ పరిస్థితి లేకపోవడంతో వాకింగ్‌ను ఆశ్రయించక తప్పడంలేదు.

ఏదేమైనా కరువు, అధిక ధరలు, వలసలు కారణాలతో సంక్రాంతి క్రాంతి లేని పండుగగా మారింది.

**బోస్**








## ముగిసిన పుస్తక మహోత్సవం

**రాజధాని ప్రతినిధి, విజయవాడ :** కొత్త సంవత్సరం జనవరి నెల అంటేనే సంక్రాంతి పండగతో ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొంటుంది. దీనికి మరింత వన్నె తెచ్చేందుకు పుస్తకాల పండగా జరుగుతుంది. ప్రతి ఏడాది నిర్వహించే ఈ ఏడాది కూడా విజయవాడ పీ డబ్ల్యూ డీ గ్రౌండ్స్‌లో పుస్తక మహోత్సవం ఘనంగా జరిపారు. పుస్తక మహోత్సవం సాహితీ ప్రియులకు ఎంతో ఇష్టమైనది. దీని కోసం పబ్లిషర్లు, రచయితలు, కవులు, జర్నలిస్టులు, సాహితీ ప్రియులు ఎంతగానో ఎదురు చూస్తుంటారు. విజయవాడ పుస్తక ప్రదర్శన జనవరి 1 నుంచి12 వరకు ఘనంగా జరిగింది. రెండున్నర దశాబ్దాలకు పైగా నిర్విరామంగా జరుగుతున్న వేడుక ఇది. ఏటా లక్షలాది మంది పుస్తక మహోత్సవానికి తరలివస్తారు. పుస్తక మహోత్సవంలో ఈ సారి 198 స్టాళ్ళ ఏర్పాటు చేశారు. 12 రోజులూ మధ్యాహ్నం 2 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకూ ప్రదర్శన కొనసాగింది. పుస్తక ప్రదర్శనకు ప్రవేశం ఉచితం. ఈ ఏడాది పుస్తక మహోత్సవానికి నాలుగు లక్షల మందికి పైగా పుస్తక ప్రియులు తరలివచ్చారు.









## సంక్రాంతి శుభాకాంక్షలు







































| టైమ్ | పబ్లిక్ | వయోవృద్ధులు |
|---|---|---|
| 15 రోజుల నుండి 45 రోజుల వరకు | 4.75% | 5.25 |
| 46రోజుల నుండి 90రోజుల వరకు | 5.25 | 5.75 |
| 91 రోజుల నుండి 179 రోజుల వరకు | 6.25 | 6.75 |
| 180 రోజుల నుండి 12 నెలల వరకు | 6.50 | 7.00 |
| 1 సంవత్సరము నుండి 2 సం॥లోపు | 7.50 | 8.00% |
| 2. సంవత్సరములు ఆపైన | 7.00 | 7.50 |

శాఖ మేనేజర్స్ : ఫోన్ నెంబర్లు :
(రాయపూడి) 08645-244266 (తుళ్ళూరు) 08645-244969
(ఉండవల్లి )08645-273477 (అనంతవరం)08645-281101































Printed & Published by Shri Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt. Ltd., and Printed at M/s Jagati Publications Ltd., Sakshi Press, Survey No. 766/2, Ankireddy Palem Village, Guntur Rural, 522005, Guntur Distt. A.P. and Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur Distt, Andhra Pradesh-522237. Editor Shri Pattan Hussain Khan. RNI NO: APTEL/2015/66622, Postal Regd No: GTR/84/2016-18, Cell 9440662699, Email : info@rajadhanivartalu.com